PRGI Regd. No : APTEL/26/A0819

నేటిపత్రిక

# ప్రజాసీమ

జాతీయ తెలుగుదినపత్రిక

విలేకరులు కావలెను.

నిజాన్ని నిర్భయంగా ప్రచురిస్తూ పత్రికా రంగంలో కొత్త ఒరవడిని సృష్టిస్తున్న నేటి దినపత్రిక ప్రజాసీమ పత్రికలో పనిచేసేందుకు నియోజకవర్గ ఇన్‌చార్జులు, మండల విలేకరులు కావలెను

సంప్రదించవలసిన నెంబర్లు

8074596109, 9676747256

ప్రచురణ : వైయస్ఆర్ కడప జిల్లా | సంపుటి : 01 | సంచిక: 131 | 26 బుధవారం ఆగస్టు 2026 | పేజీలు : 08 | వెల: 02

Circulated At YSR Kadapa, Annamayya, Vijayawada, Tirupathi, Chittor, Kurnool, Nandyal, Ananthapur, Puttaparthi, SPSR Nellore, VIshakapatnam, East Godavari, West Godavari

## ఆగస్టు 31న వెలిగొండ

# ప్రాజెక్టు ప్రారంభం




ఈ నెల 31న వెలిగొండ ప్రాజెక్టును ప్రారంభించనున్న సీఎం చంద్రబాబు
30 ఏళ్ల క్రితం తాను శంకుస్థాపన చేసిన ప్రాజెక్టును ప్రారంభిస్తున్నట్లు వెల్లడి
నల్లమల సాగర్‌లోకి 10.7 టీఎంసీల నీటిని విడుదల చేయనున్న ప్రభుత్వం
పశ్చిమ ప్రకాశం ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని హామీ
వెలిగొండ జలాలతో ఈ ప్రాంత అభివృద్ధికి రెక్కలు వస్తాయని ధీమా



ఉమ్మడి ప్రకాశం జిల్లా పశ్చిమ ప్రజల మూడు దశాబ్దాల కలను సాకారం చేస్తూ, అత్యంత ప్రతిష్ఠాత్మకమైన వెలిగొండ ప్రాజెక్టును ఈ నెల 31వ తేదీన ప్రారంభించనున్నట్లు ముఖ్యమంత్రి చంద్రబాబు ప్రకటించారు. 1996లో ఉమ్మడి రాష్ట్ర ముఖ్యమంత్రిగా తానే శంకుస్థాపన చేసిన ఈ ప్రాజెక్టును, మళ్లీ తన చేతుల మీదుగానే ప్రారంభించడంపై ఆయన ఎక్స్ వేదికగా భావోద్వేగంతో స్పందించారు. 'వెలిగొండ జలసిరులు – అభివృద్ధికి రెక్కలు' అంటూ ఆయన తన ఆనందాన్ని పంచుకున్నారు.

# తెలంగాణ మోడల్‌లో కులగణన

- జనగణనలో కులగణన విధానం సరిగా లేదు
- ప్రశ్నావళి మార్చేందుకు అఖిలపక్షం ఏర్పాటు
- ప్రధాని మోడీకీ రాహుల్, ఖర్గేల లేఖ






**న్యూఢిల్లీ,ఆగస్టు 25 ప్రజాసీమ న్యూస్:**

జనగణన పద్ధతిపై కాంగ్రెస్ అగ్రనేతలు రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే నిరసన వ్యక్తం చేశారు. ఈ క్రమంలో ప్రధానమంత్రి నరేంద్రమోదీకి మంగళవారం ఖర్గే, రాహుల్ సుదీర్ఘ లేఖ రాశారు. ఈ లేఖలో పలు అంశాలను ప్రస్తావించారు. కులగణలో తెలంగాణ మోడల్‌ను అమలు చేయాలని డిమాండ్ చేశారు. జనగణనలో కులాల నమోదుకు 'ఓపెన్-ఎండెడ్' విధానాన్ని అమలు చేయడాన్ని తీవ్రంగా తప్పుబట్టారు. కేంద్ర ప్రభుత్వం తీసుకొచ్చిన కులాల లెక్కింపు విధానాలతో తీవ్ర నష్టం జరుగుతోందని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే ఆందోళన వ్యక్తం చేశారు. 'ఒకే కులం వేర్వేరు పేర్లతో విడిపోయి లక్షలాది కులాల పేర్లుగా నమోదవుతాయని.. దీనివల్ల లెక్కింపు డేటా పూర్తిగా నిరుపయోగంగా మారుతుందని తెలిపారు. ప్రశ్నావళిలో 'వెనుకబడిన వర్గాలు' అనే పదమే లేకపోవడంపై అభ్యంతరం వ్యక్తం చేశారు. ఎస్సీ, ఎస్టీ తరహాలోనే బీసీ, ఓబీసీ కులాల నమోదుకూ 'డ్రాప్-డౌన్ జాబితా' విధానాన్ని ఉపయోగించాలని రాహుల్ గాంధీ, మల్లికార్జున ఖర్గే సూచించారు. తెలంగాణ (2024), బిహార్ (2022) సర్వేల్లో వాడిన కులాల జాబితా నమూనాలను ప్రధానికి పంపించారు. ...మిగతా 2 లో...

# భవిష్యత్ తరానికి బాధ్యతలు అప్పగించాల్సి ఉంది

- గడ్కరీ వ్యాఖ్యలతో రాజకీయ కలకలం
- కేంద్రంలో కొత్త తరానికి అవకాశం ?



**న్యూఢిల్లీ,ఆగస్టు 25 ప్రజాసీమ న్యూస్:**

కేంద్ర మంత్రిమండలిలో మార్పులు చేర్పులపై గత కొంతకాలంగా ఊహాగానాలు వినిపిస్తున్న వేళ కేంద్రమంత్రని నితిన్ గడ్కరీ వ్యాఖ్యలు రాజకీయకాకను రేపుతున్నాయి. యువతరానికి బాధ్యతలు అప్పగించాల్సన సమయం వచ్చిందని కేంద్రమంత్రి నితిన్ గడ్కరీ కీలక వ్యాఖ్యలు చేశారు. కొత్తతరానికి బాధ్యతలు అప్పగించాల్సిన సమయం వచ్చిందన్నారు. ఈ మేరకు మహారాష్ట్రలోని నాగ్‌పుర్‌లో జరిగిన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. గడ్కరీ తాజా వ్యాఖ్యలు రాజకీయ వర్గాల్లో తీవ్ర చర్చకు దారితీశాయి. నేను చేయాలనుకున్నంత కాలం పనిచేశాను. ప్రస్తుతం నేను మునుపటిలా పనిచేయలేకపోతున్నా. ప్రజాపనుల్లో ప్రమేయం తగ్గిపోయింది. ఆ పనిని కొత్త తరాలకు అప్పగించాలి. కొత్తవారికి సీనియర్లు మార్గనిర్దేశం చేస్తున్నారు. ...మిగతా 2 లో...

# స్థానిక ఎన్నికలు స్వేచ్ఛగా జరిగితే వైసీపీదే విజయం: జగన్



స్థానిక ఎన్నికలు కేవలం గెలుపోటములకు మాత్రమే సంబంధించినవి కావన్న జగన్
క్షేత్రస్థాయిలో శ్రమిస్తున్న కార్యకర్తలకు అండగా నిలబడాల్సిన సమయమని వ్యాఖ్యకుటుంబ సభ్యులను బరిలోకి దించేందుకు వెనుకాడవద్దని పిలుపుపోటీలు లేకుండా ఏకగ్రీవాలకు తావు ఇవ్వకూ దదని హెచ్చరిక
పోలీసులు నిష్పక్షపాతంగా వ్యవహరించాలని వ్యాఖ్యస్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా, నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని వైసీపీ అధినేత జగన్ ధీమా వ్యక్తం చేశారు. పార్టీ ముఖ్యనేతలతో ఈరోజు నిర్వహించిన సమావేశంలో ఆయన పాల్గొని, రాబోయే స్థానిక ఎన్నికలపై దిశానిర్దేశం చేస్తూ పలు కీలక వ్యాఖ్యలు చేశారు.





# 'గ్రేట్ గ్రీన్ వాల్' కార్యక్రమంలో భాగంగా తాటి వనాలను పెంచే కార్యక్రమం ప్రారంభమైంది:

**పవన్ కల్యాణ్**



తీరప్రాంతం వెంబడి 5,499 హెక్టార్లలో తాటి వానాలను ఏర్పాటు చేస్తున్నామన్న పవన్
తుపాన్లు సంభవించినప్పుడు తీరప్రాంత గ్రామాలకు రక్షణ గోడలా పనిచేస్తాయని వెల్లడి
కఠిన తీరప్రాంత వాతావరణాన్ని తట్టుకునే శక్తి తాటిచెట్లకు ఉందని వ్యాఖ్యరాష్ట్రంలోని సుదీర్ఘ తీరప్రాంతానికి సహజమైన రక్షణ కవచాన్ని ఏర్పరచేందుకు 'గ్రేట్ గ్రీన్ వాల్' ప్రాజెక్టులో భాగంగా తాటివనాలను పెంచే ప్రక్రియను ప్రారంభించినట్లు ఆంధ్రప్రదేశ్ ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ వెల్లడించారు. తీరప్రాంతం వెంబడి సుమారు 5,499 హెక్టార్ల పరిధిలో ఈ తాటి వనాలను ఏర్పాటు చేస్తున్నట్లు ఆయన వివరించారు.

## పునరుత్పాదక ఇంధన రంగంలో

# ముందుంటాం...

ఏపిలో సోలార్ విద్యుత్‌కు ప్రాధాన్యం
హులికెరలో సుజ్లాన్ విండ్ పవర్‌కు శంకుస్థాపప
పవన్ విద్యుత్‌లో పలువురికి ఉద్యోగావకాశాలు: లోకేశ్ వెల్లడి

**అనంతపురం,ఆగస్ట్25 ప్రజాసీమ న్యూస్:**

ఆంధ్రప్రదేశ్‌ను పునరుత్పాదక ఇంధన రంగంలో దేశంలోనే ప్రథమ స్థానంలో నిలబెట్టడమే ప్రభుత్వ లక్ష్యమని ఐటీ, విద్యాశాఖ మంత్రి నారా లోకేష్ తెలిపారు. అనంతపురం జిల్లాలో సుజ్లాన్ గ్రూప్ చేపడుతున్న ప్రాజెక్టుల నేపథ్యంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలో అదనంగా 1.3 గిగావాట్ల పునరుత్పాదక ఇంధన సామర్థ్యాన్ని అందుబాటులోకి తీసుకురావడానికి సుజ్లాన్ గ్రూప్ పెట్టుబడులు పెడుతోందని నారా లోకేష్ వెల్లడించారు. ఉరుకొండ వద్ద ఉన్న బ్లేడ్ల తయారీ యూనిట్ విస్తరణతో పాటు కొత్త ప్రాజెక్టుల ద్వారా దాదాపు 4,000 ప్రత్యక్ష, పరోక్ష ఉద్యోగాలు అందుబాటులోకి రానున్నాయని తెలిపారు. 2016లో ప్రారంభమైన అనంతపురం సుజ్లాన్ ప్లాంట్ ద్వారా ఇప్పటికే సుమారు 2,000 మందికి ఉపాధి లభించిందని మంత్రి పేర్కొన్నారు. ఇందులో దాదాపు 70 శాతం మంది స్థానిక యువత ఉండటం సంతోషకరమన్నారు. స్థానిక ఐటీఐలను దత్తత తీసుకుని శిక్షణ అందించడం ద్వారా యువతకు ఉపాధి అవకాశాలు కల్పిస్తున్నామని చెప్పారు. సుజ్లాన్ సంస్థ వర్క్‌ఫోర్స్‌లో 40 శాతం మంది మహిళలు ఉండటం అభినందనీయమని నారా లోకేష్ అన్నారు. పరిశ్రమల అభివృద్ధితో పాటు స్థానికులకు ఉద్యోగ అవకాశాలు పెరగడంపై ప్రభుత్వం ప్రత్యేకంగా దృష్టి సారిస్తోందని తెలిపారు. పారిశ్రామికవేత్తలు, ప్రభుత్వ అధికారులతో నెలవారీ సమావేశాలు నిర్వహించి పరిశ్రమలకు ఎదురయ్యే సమస్యలను వేగంగా పరిష్కరించేందుకు ప్రత్యేక అడ్వైజరీ బోర్డును ఏర్పాటు చేయనున్నట్లు మంత్రి వెల్లడించారు. ...మిగతా 2 లో...

# ఇక పైలెట్లకూ డోపింగ్ టెస్ట్‌లు

మొదటిపేజీ తరువాయి

భద్రత, నిర్వహణ పరమైన అంశాలను పరిగణనలోకి తీసుకొని దీనిపై ఓ నిర్ణయం తీసుకుంటామన్నారు. మాదకద్రవ్యాల వినియోగానికి సంబంధించిన ప్రస్తుత నిబంధనలను మరింత కఠినం చేసే మార్గాలపైనా డీజీసీఏ అధ్యయనం చేస్తోందని రామ్మోహన్ నాయుడు తెలిపారు. ఇటీవల జరిగిన ఎయిర్ ఇండియా పుకెట్–ఢిల్లీ విమాన ఘటనపై మాట్లాడుతూ.. దీనిపై ఎయిర్‌క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు చేస్తోందన్నారు. విమానంలోని పైలెట్ డేటా రికార్డర్ దర్యాప్తు సంస్థ ఆధీనంలో ఉందని పేర్కొన్నారు. త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని.. బాధ్యులపై చర్యలు తీసుకుంటామని తెలిపారు. థాయ్‌లాండ్ నుంచి ఢిల్లీకి వస్తున్న విమానం ఆగస్టు 4న తీవ్ర కుదుపులకు లోనైన సంగతి తెలిసిందే. ఈ ఘటనలో 17 మంది గాయపడ్డారు. ఈ ఘటన అనంతరం పైలట్లు ఇద్దరికీ డ్రగ్ టెస్ట్ నిర్వహించారు. తొలి పరీక్షలో పైలట్–ఇన్– కమాండ్‌కు పాజిటివ్ వచ్చింది. దీని తర్వాత సైకోయాక్టివ్ పరీక్ష నిర్వహించగా.. గంజాయి సేవించినట్లు నిర్ధరణ అయ్యింది. ఈ ఘటనపై ఎయిర్ క్రాఫ్ట్ యాక్సిడెంట్ ఇన్వెస్టిగేషన్ బ్యూరో దర్యాప్తు జరుపుతోందని పేర్కొన్నారు. విమానం డేటా రికార్డర్లు, ఇతర భాగాలు సురక్షితంగా ఉన్నందున, త్వరలోనే ప్రాథమిక నివేదిక వచ్చే అవకాశం ఉందని తెలిపారు. ప్రస్తుతం పైలట్ నెట్‌వర్క్‌లో కేవలం పదిశాతం మందికి మాత్రమే రాండమ్‌గా డోప్ టెస్టులు నిర్వహిస్తున్నారని రామ్మోహన్ వెల్లడించారు. ప్రతీ పైలట్‌కు సంవత్సరంలో కనీసం ఒక్కసారైనా రాండమ్‌గా పరీక్ష నిర్వహించాలనే ప్రతిపాదనను ప్రభుత్వం పరిశీలిస్తోందని అన్నారు. విమాన ప్రయాణికుల భద్రత అత్యంత ముఖ్యమైనదని చెప్పారు. విమాన సంస్థల ఆపరేషనల్ ప్రభావం కూడా దెబ్బతినకుండా ఈ రెండింటి మధ్య సమతుల్యత పాటిస్తామని రామ్మోహన్ నాయుడు పేర్కొన్నారు.

# ఫీజులే చెల్లించరు...
## విదేశీ విద్య ఎలా వస్తుంది

మొదటిపేజీ తరువాయి

ఈ మేరకు కాంగ్రెస్ సర్కార్‌పై కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. లక్షలాది మంది విద్యార్థులు పడుతున్న మానసిక క్షోభ సీఎంకు పట్టదా అని నిలదీశారు. 'సర్టిఫికెట్లు ఇవ్వకుండా కాలేజీ యాజమాన్యాలు.. విద్యార్థులకు చేస్తున్న అవమానాలు కనిపించడం లేదా? ఫీజు బకాయిలు అడిగితే కాలేజీ యాజమాన్యాలను బెదిరించడం తప్ప కాంగ్రెస్ సర్కార్ సాధించిందేమిటన్నారు. ఫీజు రీయింబర్స్ బకాయిల వల్ల దళిత, గిరిజన, బలహీనవర్గాల విద్యార్థులు ఉన్నత విద్యకు దూరమవుతున్నా పట్టదా? ఇందిరమ్మ రాజ్యమంటే దళిత, గిరిజన, బడుగు, బలహీనవర్గాల పిల్లలకు ఉన్నత విద్యకు దూరం చేయడమేనా? వన్ టైం సెటిల్‌మెంట్ కింద బకాయిలన్నీ చెల్లిస్తామని ఇచ్చిన హామీ ఏమైంది?' అంటూ బండి సంజయ్ ప్రశ్నల వర్షం కురిపించారు. మామిలిచ్చి మోసం చేయడంలో బీఆర్ఎస్ సర్కార్‌ను మించిపోతున్నారని కేంద్ర మంత్రి వ్యాఖ్యానించారు. తక్షణమే రూ.15 వేల కోట్ల ఫీజు రీయింబర్స్‌మెంట్ బకాయిలను చెల్లించాలని డిమాండ్ చేశారు. అందులో భాగంగానే బీజేపీ స్టేట్ చీఫ్ రాంచంద్రరావు 'ఫీజు బకాయి– బీజేపీ లడాయి' దీక్ష చేపట్టారని చెబుతూ.. ఆయన 'దీక్ష'కు సంపూర్ణ సంఘీభావం తెలిపారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షుడి దీక్షకు మద్దతుగా రాష్ట్రవ్యాప్తంగా విద్యార్థులు ఉద్యమిస్తున్నారన్నారు. రాంచంద్రరావు ఆధ్వర్యంలో కాంగ్రెస్ ప్రభుత్వం మెడలు వంచేదాకా పోరాటం కొనసాగిస్తామని స్పష్టం చేశారు. భవిష్యత్తులో జరగబోయే పరిణామాలకు రాష్ట్ర ప్రభుత్వమే బాధ్యత వహించాలని కేంద్ర మంత్రి బండి సంజయ్ పేర్కొన్నారు.

# పునరుత్పాదక ఇంధన రంగంలో ముందుంటాం...

మొదటిపేజీ తరువాయి

పెట్టుబడులు ఆలస్యం కాకుండా 'స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్' విధానంలో వేగవంతమైన నిర్ణయాలు తీసుకుంటామని స్పష్టం చేశారు. రాష్ట్రంలో పునరుత్పాదక ఇంధన రంగానికి అనుకూలమైన వాతావరణాన్ని మరింత బలోపేతం చేసి భారీ పెట్టుబడులను ఆకర్షించడంతో పాటు స్థానిక యువతకు పెద్ద ఎత్తున ఉపాధి అవకాశాలు కల్పించడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని నారా లోకేష్ పేర్కొన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో అన్ని ప్రాంతాల్లో సోలార్ విద్యుత్ ఏర్పాటును ప్రోత్సహిస్తున్నామని మంత్రి నారా లోకేశ్ వెల్లడించారు. తిరుపతిలో సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటించారు. మంగళవారం అనంతపురం జిల్లా రాయదుర్గం నియోజకవర్గంలోని కణెకల్లు మండలం హులికెరలో సుజ్లాన్ విండ్ పవర్ ప్రాజెక్టుకు మంత్రి లోకేశ్ శంకుస్థాపన చేశారు. అలాగే సుజ్లాన్ 144 న్యూ బ్లేడ్ ప్రొడక్షన్ లైన్స్‌ను ప్రారంభించారు. అనంతపురం జిల్లాలో సుజ్లాన్ సంస్థ రూ.10 వేల కోట్ల పెట్టుబడితో 1,325 మెగావాట్ల పవన విద్యుత్ ప్రాజెక్టులను ఏర్పాటు చేయనుంది. పవన విద్యుత్ ప్రాజెక్టుల ద్వారా ప్రత్యక్షంగా, పరోక్షంగా 4 వేల మందికి ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించనున్నట్లు సుజ్లాన్ సంస్థ ప్రకటించింది. రాష్ట్రంలో సుజ్లాన్ ఇప్పటికే కీలక పవన్ విద్యుత్ సంస్థగా ఎదిగింది. ఏపీలో ఈ సంస్థకు 1700 మెగావాట్లకు పైగా స్థాపిత సామర్థ్యం ఉంది. ఇది 2030 నాటికి అదనంగా 5 వేల మెగావాట్ల పునరుత్పాదక ఇంధన ప్రాజెక్టులను ఏర్పాటు చేయాలని సుజ్లాన్ ప్రణాళికలు రూపొందించింది. నిర్దేశించుకున్న లక్ష్యానికి చేరుకునేందుకు ఈ సంస్థ ముందుకు సాగుతోంది.

# బిసిలపై జగన్‌ది కపట ప్రేమ

మొదటిపేజీ తరువాయి

ఒకటి, బలహీన వర్గాలను ముఖ్యంగా బీసీలను బలిపశువులను చేయడం, రెండవది, మద్యం కుంభకోణం వంటి అవినీతి వ్యవహారాల నుంచి తనను తాను రక్షించుకోవడానికి తన పార్టీలోని బీసీ నాయకులను నేర లేదా అవినీతి కేసుల్లో ఇరికించడమని యనమల ఆరోపించారు. బలహీన వర్గాలు రాజకీయంగా, ఆర్థికంగా సాధికారత సాధించాలని జగన్, వైసీపీ ఎప్పుడూ కోరుకోలేదని చెప్పారు. బలహీన వర్గాల సమస్యలను పరిష్కరించడంలో వారికి టీడీపీ మాత్రమే అత్యంత ప్రాధాన్యం ఇస్తోందని వ్యాఖ్యానించారు. అంతేకాకుండా, టీడీపీ ఆవిర్భావం నుంచి బీసీలే టీడీపీకి వెన్నుముకగా నిలిచారని యనమల రామకృష్ణుడు పేర్కొన్నారు.

# తెలంగాణ మోడల్‌లో కులగణన

మొదటిపేజీ తరువాయి

ప్రస్తుత గందరగోళ ప్రశ్నావళిని వెంటనే రద్దు చేసి, అన్ని పార్టీలు – నిపుణులతో చర్చించి ఓ కొత్త ప్రశ్నావళిని రూపొందిం చాలని ఖర్గే, రాహుల్ డిమాండ్ చేశారు. ఇదిలావుంటే రాజ్యాంగం కల్పించిన రిజర్వేషన్లను అంతం చేయడానికి మోదీ ప్రభుత్వం కుట్రపన్నిందని, దీనిలో భాగంగానే కేంద్రానికి చెందిన వివిధ శాఖల్లో ఖాళీగా ఉన్న 8.2లక్షలకు పైగా ఉద్యోగాలను భర్తీ చేయడంలేదని కాంగ్రెస్‌పార్టీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. మంత్రిత్వ శాఖల వారీగా ఖాళీగా ఉన్న పోస్టులపై మీడియా నివేదికను ఉటంకిస్తూ విమర్శలు సంధించారు. '2015లో కేంద్ర ప్రభుత్వ శాఖల్లో 4.21లక్షల ఉద్యోగాలు భర్తీకాకుండా ఉన్నాయి. 2024కు వాటి సంఖ్య 8.24 లక్షలకు చేరాయి. రైల్వేల్లో 2.40లక్షలు, కేంద్ర హోంశాఖ పరిధిలో 1.10 లక్షలు ఉద్యోగాలు భర్తీ చేయాల్సి ఉంది. ప్రభుత్వ రంగ సంస్థల్లోని 5.1 లక్షల శాశ్వత ఉద్యోగాలను రద్దు చేశారు. ఇవికాక రక్షణ రంగంలో 2.41 లక్షల పోస్టులు ఖాళీగా ఉన్నాయని ఖర్గే తెలిపారు. ఒప్పంద ఉద్యోగులు 19శాతం నుంచి 49శాతానికి పెరిగారని వెల్లడించారు. ఇది ఒక్క ఉపాధి సమస్య మాత్రమే కాదు. ఎస్సీ, ఎస్టీ, ఓబీసీ, ఈడబ్ల్యూఎస్ వర్గాలకు చెందిన సామాజిక న్యాయం అంశం కూడా ఇమిడి ఉందని పేర్కొన్నారు. విద్య, ఉపాధి రంగాల్లో యువ భారతీయుల జీవితాలను మోదీ ప్రభుత్వం ధ్వంసం చేసిందని మల్లికార్జున ఖర్గే ధ్వజమెత్తారు. దేశంలో 15 నుంచి 29 ఏళ్ల వయసు గల 8.7 కోట్ల మంది యువత చదువులు, ఉపాధికి దూరమయ్యారని, వారికి ఎటువంటి నైపుణ్య శిక్షణలూ అందడంలేదన్నారు. నీతిఆయోగ్ నివేదికను ప్రస్తావిస్తూ ఈ వ్యాఖ్యలు చేశారు. దేశంలో గత 40 ఏళ్లలో ఎన్నడూ లేనంతగా నిరుద్యోగుల శాతం పెరిగిందని కాంగ్రెస్ పార్టీ అగ్రనేత ప్రియాంకా గాంధీ విమర్శించారు.

# 30 ఏళ్ల నాటి నిర్ణయం ఫలించింది

మొదటిపేజీ తరువాయి

ఈ నెల 31న 10.7 టీఎంసీల నీటిని నల్లమల సాగర్‌కు విడుదల చేయనున్నాం. మార్కాపురం జిల్లాను ఏర్పాటు చేసి పశ్చిమ ప్రకాశం ప్రజల ఆకాంక్షను నెరవేర్చాం. రాయలసీమ, ఉమ్మడి ప్రకాశం ప్రాంతాలను హార్టికల్చర్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు రూ.లక్ష కోట్ల పెట్టుబడులతో త్వరలో పనులు ప్రారంభిస్తాం అని అన్నారు. బెంగళూరు–అమరావతి హైవే, రామాయపట్నం పోర్టుతో వాణిజ్య, పారిశ్రామిక అభివృద్ధికి అవకాశాలు పెరుగుతాయి. ప్రతి ఇంటికీ కుళాయి కనెక్షన్ ద్వారా స్వచ్ఛమైన తాగునీరు అందించి ఫ్లోరైడ్ సమస్యకు శాశ్వత పరిష్కారం చూపిస్తామని చంద్రబాబు పేర్కొన్నారు.

# శరవేగంగా క్వాంటమ్ వ్యాలీ పనులు

మొదటిపేజీ తరువాయి

ఆంధ్రప్రదేశ్‌ను క్వాంటం టెక్నాలజీకి నాలెడ్జ్ హబ్‌గా అభివృద్ధి చేయాలనే లక్ష్యంతో 'క్వాంటం వ్యాలీ'ని ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. హైదరాబాద్‌ను ఐటీ, ఐటీఈఎస్ రంగాల్లో అభివృద్ధి చేసిన విధంగానే క్వాంటం కంప్యూటింగ్ రంగాన్ని ప్రోత్సహించాలన్నదే తమ ఉద్దేశమన్నారు. ఐబీఎం, టిసిఎస్ తదితర సంస్థల భాగస్వామ్యంతో క్వాంటం ల్యాబ్ నిర్మిస్తున్నట్లు చెప్పారు. 45,216 చదరపు అడుగుల్లో క్వాంటం వ్యాలీ భవనాన్ని నిర్మాణం చేస్తున్నామన్నారు. భవనం ప్రధాన నిర్మాణ పనుల్లో ఎక్కువ భాగం పూర్తయిందని.. క్వాంటం ల్యాబ్‌లో 'రూమ్ విథిన్ రూమ్' ప్రత్యేక డిజైన్‌ను ఉపయోగిస్తున్నట్లు చెప్పారు. బయటి శబ్దాలు, ట్రాఫిక్ శబ్దాలు ల్యాబ్‌ను ప్రభావితం చేయకుండా ప్రత్యేక శబ్ద నియంత్రణ సాంకేతికతను ఏర్పాటు చేస్తున్నట్లు మంత్రి వెల్లడించారు. క్వాంటం చిప్‌లను సుమారు మైనస్ 273 డిగ్రీల సెల్సియస్ వద్ద చల్లబరచడానికి హీలియం కంప్రెసర్లు, క్రయోజెనిక్ డైల్యూషన్ రిఫ్రిజిరేటర్లను ఉపయోగించనున్నట్లు తెలిపారు. నిరంతర విద్యుత్ సరఫరా కోసం డ్యూయల్ యాక్టివ్ ఫీడర్ సిస్టమ్‌ను ఏర్పాటు చేస్తున్నామని అన్నారు. విద్యుత్ గ్రిడ్ నుంచి వచ్చే హార్మోనిక్స్, శబ్దాలను ఫిల్టర్ చేయడానికి ఐ13 రేటెడ్ ఐసోలేషన్ ట్రాన్స్‌ఫార్మర్లు ఉపయోగిస్తున్నట్లు తెలిపారు. కార్బన్ ఉద్గారాలను తగ్గించేందుకు గ్రీన్ బిల్డింగ్ కాన్సెప్ట్‌ను అమలు చేస్తున్నామన్నారు. క్వాంటం ల్యాబ్ పక్కన మొత్తం 50 ఎకరాల్లో రెండు భారీ టవర్లను నిర్మించనున్నట్లు చెప్పారు. రెండు టవర్లను ఒక్కొక్కటి 48 అంతస్తుల మేర సుమారు 202 మీటర్ల ఎత్తులో నిర్మించనున్నట్లు తెలిపారు. మొత్తం విస్తీర్ణం సుమారు 37 లక్షల చదరపు అడుగుల్లో రెండు టవర్లను నిర్మిస్తామన్నారు. ఈ టవర్లలో స్టార్టప్‌లు, డెవలప్‌మెంట్ సంస్థలు, వివిధ టెక్నాలజీ కంపెనీలకు స్థలాన్ని కేటాయించనున్నట్లు చెప్పారు. ల్గ÷దరాబాద్ సైబర్ టవర్స్ తరహాలో మరింత మెరుగైన క్వాంటం టెక్నాలజీ ఎకోసిస్టమ్‌ను అభివృద్ధి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నామని మంత్రి చెప్పారు. ముఖ్యమంత్రి చంద్రబాబు స్వయంగా టవర్ల డిజైన్లను పరిశీలించి తుది రూపం ఇచ్చారని తెలిపారు. ముఖ్యమంత్రి, మంత్రి నారా లోకేశ్ క్వాంటం వ్యాలీ ప్రాజెక్టును వ్యక్తిగతంగా కూడా పర్యవేక్షిస్తున్నారని అన్నారు. క్వాంటం కంప్యూటింగ్ ద్వారా యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించడంతో పాటు ప్రజల ఆర్థిక స్థితిగతులను మెరుగుపరుస్తా మన్నారు. స్టార్టప్‌లు, పరిశ్రమలను ఆకర్షించడమే ప్రధాన లక్ష్యమన్నారు. ఆంధ్రప్రదేశ్‌ను ప్రపంచస్థాయి క్వాంటం టెక్నాలజీ కేంద్రంగా తీర్చిదిద్దుతామని అన్నారు. క్వాంటం టెక్నాలజీ ఇంకా కొత్తదే కావడంతో ఎర్లీ బర్డ్ అడ్వాంటేజ్‌ను ఆంధ్రప్రదేశ్ తీసుకునే ప్రయత్నం చేస్తోందని మంత్రి నారాయణ పేర్కొన్నారు.



# ఎపిలో జూడాల సమ్మె విరమణ

మొదటిపేజీ తరువాయి

జూనియర్ వైద్యుల సమ్మెపై దాఖలైన ప్రజా ప్రయోజన వ్యాజ్యం(పిల్)పై మంగళవారం హైకోర్టు విచారణ చేపట్టింది. ఈ సందర్భంగా జూడాలు సమ్మె విరమిస్తున్నట్లు న్యాయస్థానానికి తెలియజేశారు. అదే సమయంలో తమ డిమాండ్ల పరిష్కారానికి ప్రభుత్వం తగిన చర్యలు తీసుకునేలా ఆదేశించాలని కోర్టును కోరారు. జూనియర్ వైద్యుల డిమాండ్లను పరిష్కరించే అంశంపై రెండు వారాల్లో నిర్ణయం తీసుకోవాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని హైకోర్టు ఆదేశించింది. దీంతో ఏపీలో జూనియర్ వైద్యుల సమ్మెకు ప్రస్తుతానికి తెరపడినట్లైంది. ఇదిలావుంటే జూనియర్ డాక్టర్ల డిమాండ్లపై ప్రభుత్వం సానుకూలంగా ఉందని వైద్య ఆరోగ్య శాఖ మంత్రి సత్య కుమార్ స్పష్టం చేశారు. మంగళవారం అమరావతిలో ఆయన మాట్లాడుతూ.. జూడాల సమస్యలను సీఎం చంద్రబాబు దృష్టికి తీసుకెళ్లామని తెలిపారు. చర్చల ద్వారా అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారం తీసుకొస్తామని ఆశాభావం వ్యక్తం చేశారు. జూడాల స్టైఫండ్ పెంపుపై ప్రత్యేక కమిటీ ఏర్పాటు చేసినట్లు ప్రకటించారు. హైకోర్టు సూచనల మేరకు ఆరోగ్య శాఖ కార్యదర్శి వీర పాండ్యన్ ఆధ్వర్యంలో ఈ కమిటీ పని చేస్తుందని వివరించారు. ఒకటి, రెండు రోజుల్లో జూడా ప్రతినిధులతో ఈ కమిటీ సమావేశం అవుతుందన్నారు. అయితే తెలంగాణలో స్టైఫండ్ అధికంగానే ఉందని.. ఇతర దక్షిణాది రాష్ట్రాల స్టైఫండ్‌లతో కూడా పోల్చి ఓ నిర్ణయం తీసుకుంటామని పేర్కొన్నారు. అయితే రిటైర్మెంట్ వయసు పెంపుపై తుది నిర్ణయం తీసుకోలేదని తెలిపారు. జూడాల అభ్యంతరాల నేపథ్యంలో రిటైర్మెంట్ అంశంపై పునఃపరిశీలన చేస్తామని చెప్పారు. నాన్ క్లినికల్ పోస్టుల్లో ఎంఎస్సీ, పీహెచ్‌డీ నియామకాలపైనా కూడా సమీక్ష చేస్తామని ప్రకటించారు. ఎన్‌ఎంసీ మార్గదర్శకాల మేరకే నోటిఫికేషన్లు జారీ చేశామని మంత్రి సత్యకుమార్ వివరించారు. రాష్ట్రంలో 9,500 మంది జూడాలు కీలక వైద్య సేవలు అందిస్తున్నారని గుర్తు చేశారు. సమ్మె విరమించిన జూడాలకు ఈ సందర్భంగా మంత్రి సత్యకుమార్ కృతజ్ఞతలు తెలిపారు.



# భవిష్యత్ తరానికి బాధ్యతలు అప్పగించాల్సి ఉంది

మొదటిపేజీ తరువాయి

నేను గత 30 ఏళ్లుగా ప్రజాజీవితంలో ఉన్నాను. ఎన్నో ఒడుదొడుకులు ఎదుర్కొన్నాను. అవార్డులూ అందుకున్నాను అని గడ్కరీ గుర్తుచేసు కున్నారు. అలాగే అభివృద్ధి కార్యక్రమాల గురించి మాట్లాడారు. భవిష్యత్‌లో అభివృద్ధి పనుల సంఖ్య మరింత పెరుగుతుందని చెప్పారు. మహారాష్ట్రలో ప్రతి ఆదివాసీ గ్రామానికి విద్యుత్ సదుపాయాన్ని కల్పించడమే తన లక్ష్యమన్నారు. త్వరలోనే కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ జరగనున్నట్లు కేంద్రమంత్రి రామ్‌దాస్ అఠవాలే వెల్లడించిన సంగతి తెలిసిందే. భాజపా, మిత్రపక్షమైన ఎన్‌సీపీకి చెందిన కొత్త వారిని మంత్రివర్గంలోకి తీసుకుంటారనే ప్రచారం జరుగుతోంది. సంస్థాగతంగానూ భాజపాలో భారీ మార్పులు జరిగిన సంగతి తెలిసిందే. మరోవైపు.. 20శాతం ఇథనాల్ కలిపిన పెట్రోల్ వాడకాన్ని ప్రోత్సహిస్తోన్న నితిన్ గడ్కరీ ఆ విషయంలో విమర్శలు ఎదుర్కొంటున్నారు. ఈ20 పెట్రోల్‌తో తన కుటుంబం లబ్ది పొందుతోందంటూ పలువురు నెటిజన్లు ఆన్‌లైన్‌లో డీప్‌ఫేక్ వీడియోలు, పోస్టులు పెడుతున్నారని బాంబే హైకోర్టును కూడా ఆశ్రయించారు. తనపై వచ్చిన ఆరోపణలను ఖండించారు. ఈ నేపథ్యంలో ఆయన ఇలాంటి వ్యాఖ్యలు చేయడం ప్రాధాన్యం సంతరించుకుంది. కేంద్ర మంత్రివర్గ పునర్వ్యవస్థీకరణ వార్తల వేళ గడ్కరీ మాటలు రాజకీయంగా ప్రాధాన్యం సంతరించుకున్నాయి. మహారాష్ట్రలోని నాగ్‌పూర్‌లో జరిగిన ఓ కార్యక్రమంలో గడ్కరీ మాట్లాడుతూ.. దాదాపు మూడు దశాబ్దాలుగా ప్రజా జీవితంలో కొనసాగుతున్నానని గుర్తు చేసుకున్నారు. గతంలో పార్టీ, ప్రభుత్వం కోసం విస్తృతంగా పని చేశానని.. ఇప్పుడు తన చురుకైన పాత్రను క్రమంగా తగ్గించాల్సిన అవసరం ఉందన్నారు. యువతకు బాధ్యతలు అప్పగించి, వారు పని చేసే అవకాశాన్ని కల్పించాలన్న అభిప్రాయాన్నీ ఆయన వ్యక్తం చేశారు. ఇకపై తీవ్రమైన పాలనాపరమైన ఒత్తిళ్ల కంటే సామాజిక సంక్షేమం, గిరిజన ప్రాంతాలు, రైతుల శ్రేయస్సుపైనే దృష్టి సారిస్తానంటూ నితిన్ గడ్కరీ సంకేతాలు ఇచ్చారు. మహారాష్ట్రలో ఏ గిరిజన గ్రామమూ విద్యుత్ సౌకర్యానికి దూరంగా ఉండకూడదన్న లక్ష్యాన్నీ గడ్కరీ ప్రస్తావించారు. 'చేసినంత కాలం చేశాను.. ఇప్పుడు కొత్త తరానికి అవకాశం ఇవ్వాలి' అని అన్నారు. గడ్కరీ చేసిన ఈ వ్యాఖ్యలు బీజేపీలో జరుగుతున్న తరాల మార్పుపై మరోసారి చర్చకు దారితీశాయి. ఇటీవల పార్టీ సంస్థాగత స్థాయిలో చోటుచేసుకున్న మార్పుల నేపథ్యంలో కేంద్ర మంత్రి తాజా వ్యాఖ్యలకు మరింత ప్రాధాన్యం ఏర్పడింది.

ప్రజాసీమ

# సంపాదకీయం

## ఇరాన్‌పై ట్రంప్ ఆర్థిక యుద్ధం !

అమెరికా, ఇరాన్ యుద్ధంలో కొత్త అధ్యయం మొదలయ్యింది. ఇరాన్‌ను ఆయుధాలతో దెబ్బతీయడం కుదరని పని అని అమెరికాకు తెలిసొచ్చింది. దీంతో ఇక ఆర్థిక యుద్ధం మొదలు పెట్టింది. దీంట్లోనూ ప్రపంచ దేశాలను లాగే యత్నం చేస్తోంది. ఇరాన్‌తో సంబంధాలు పెట్టుకునే దేశాలపైనా ఆంక్షలు కొనసాగిస్తామని ట్రంప్ ప్రకటించారు. ఆయుధంతో పోరాటమైనా, ఆర్థిక పోరాటమైనా తన పంతమే నెగ్గాలన్నది ట్రంప్ వాదనగా ఉంది. నేను చెప్పినట్లు వినాలన్న ధోరణితో అమెరికా ఇప్పుడు ప్రపంచ దేశాలకు హెచ్చరికలు చేస్తోంది. ఈ క్రమంలో ఇరాన్‌పై మొన్నటి వరకు భౌతిక దాడులకు పాల్పడిన అమెరికా ఇప్పుడు రూటు మార్చింది. సరికొత్త ఆంక్షల పేరుతో టెహ్రాన్ ఆర్థిక మూలాలను దెబ్బతీయాలని యోచిస్తున్నది. ఇందులో భాగంగా అమెరికా ట్రెజరీ సెక్రటరీ స్కాట్ బెసెం ఇరాన్‌పై చరిత్రలోనే అత్యంత తీవ్రమైన ఆర్థిక ఆంక్షలను ప్రకటించారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌క్యాస్ట్' పేరుతో ఈ కొత్త ఆంక్షల ప్యాకేజీని ప్రకటించారు. కాగా, ఇరాన్ యుద్ధం ప్రపంచవ్యాప్తంగా అన్ని వర్గాలపై ప్రభావం చూపుతున్నది. పెరిగిన చమురు ధరలు జీవన వ్యయంపై ఆందోళనలను పెంచాయి. పెట్రోల్,డీజిల్ ధరలు ఏడాది క్రితం కంటే చాలా ఎక్కువగా ఉండంతో అమెరికాతో పాటు అన్ని దేశాలు ఇబ్బంది పడుతున్నాయి. మరో వైపు ఇరాన్‌పై ఆంక్షలను ఇజ్రాయెల్ ప్రధాన మంత్రి నెతన్యాహు స్వాగతించారు. ఇరాన్ ఆర్థిక మూలాలను పూర్తిగా దెబ్బతీయడమే లక్ష్యంగా ఈ చర్యలు తీసుకుంటున్నామని ఆయన తెలిపారు. టెహ్రాన్‌పై ఇది ఒక 'ఆర్థిక డి-డే' లాంటిదని హెచ్చరించారు. డిజిటల్ ఆస్తులు, టెక్నాలజీ, బంగారం, విమానయానం, నౌకా రవాణా వంటి కీలక రంగాలను ఈ ఆంక్షల పరిధిలోకి తీసుకొచ్చారు. ఇరాన్‌తో వ్యాపారం కొనసాగించే ఇతర దేశాలు, సంస్థలపై కూడా ద్వితీయ స్థాయి ఆంక్షలు విధించే ప్రమాదం ఉందని హెచ్చరించారు. దీంతో పాటు ఇరాన్ చమురు ఆదాయం, ఆయుధాల సేకరణ, సైబర్ కార్యకలాపాలతో సంబంధం ఉన్న 60కి పైగా వ్యక్తులు, కంపెనీలు, నౌకలపై కూడా ఆంక్షలు విధించారు. ఇరాన్‌తో ఆర్థిక పోరులో ఇది చివరి అంకమని అమెరికా ప్రకటించింది. ఇరాన్‌తో సంబంధాలు తెంచుకోవాలని ప్రపంచ దేశాల నాయకులను కోరారు. మీరు మా వైపు ఉంటారా లేక మాకు వ్యతిరేకంగా ఉంటారా అని అల్టిమేటం జారీ చేశారు. ఇప్పటికే ఇరాన్‌కు మద్దతు ఇస్తున్న సుమారు 60 సంస్థలు, విదేశీ నౌకలపై అమెరికా నిఘా పెట్టింది. సహకరించే ఇతర దేశాలకూ ఆంక్షల భయం ఉంటుందని తెలిపారు. ఇరాన్‌తో ఆర్థికంగా భాగస్వామ్యం వహించే ఏ దేశమైనా ఏకాకిగా మిగిలిపోతుందని బెసెంట్ తెలిపారు. ఇరాన్‌పై కొన్నినెలలుగా దాడులు చేసిన అమెరికా ఇప్పుడు ఆర్థికంగా వెన్నువిరిచే ప్రయత్నాలు మొదలుపెట్టింది. అంతర్జాతీయంగా ఇరాన్‌కున్న ఆర్థిక సంబంధాలను తెంచేయడమే లక్ష్యంగా అగ్రరాజ్యం కొత్త ఆంక్షలను ప్రకటించింది. టెహ్రాన్‌తో సంబంధాలు కొనసాగిస్తూ, నగదు అక్రమ చలామణిలో దానికి తోడ్పడే దేశాలను డాలరు వ్యవస్థ నుంచి దూరం చేస్తామని యూఎస్ ఆర్థిక మంత్రి స్కాట్ బెసెంట్ ప్రకటించారు. దీనికి ఇరాన్ దీటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కోవడానికి తమ వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార చర్యలు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ పై అమెరికా ఆంక్షలు విధించడం కొత్తేం కాదు. ఇరాన్‌కు ప్రపంచంతో ఉన్న ఆర్థిక జీవనాధారాన్ని తెగ్గొట్టడమే తాజా ఆంక్షల లక్ష్యమని బెసెంట్ ప్రకటించారు. అయితే యూఎస్ నుంచి ఎదురయ్యే ఒత్తిడిని తమ వాణిజ్య భాగస్వాములు గట్టిగా వ్యతిరేకిస్తారని టెహ్రాన్ విశ్వాసం వ్యక్తంచేసింది. ఈ మేరకు ఆ దేశ పార్లమెంట్ స్పీకర్ గాలిబఫ్ సోషల్ మీడియా వేదికగా స్పందించారు. ఇతర దేశాలతో ఇరాన్‌కున్న సంబంధాలను తెగ్గొట్టే స్థితిలో అమెరికా లేదన్నారు. అమెరికన్ల ప్రగల్భాలను ఎవరూ నమ్మరు. అమెరికా ఆంక్షలప్రకటనను పరిగణనలోకి తీసుకోబోమని మా వాణిజ్య భాగస్వాములు ఇప్పటికే మాకు సందేశాలు పంపారని పేర్కొన్నారు.యూఎస్ ప్రకటనపై ఇటు ఇరాన్ ప్రభుత్వం కూడా ఘాటుగా స్పందించింది. ట్రంప్ ప్రభుత్వం విధించిన ఆంక్షలను ఎదుర్కొవడానికి మా వద్ద రెండేండ్ల ప్రణాళిక ఉందని, ప్రతీకార దాడులు తప్పవని బదులిచ్చింది. ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదనీజాదేహ్ మాట్లాడుతూ.. అమెరికా ఆంక్షలను ఎదుర్కొనేందుకు మేం సర్వసన్నద్ధంగా ఉన్నాం. శత్రువులు మాపై ఆర్థిక ఉగ్రవాద దాడికి పాల్పడాలని చూస్తున్నారు. కానీ, మా వద్ద కూడా తగిన సాధనాలు ఉన్నాయి. ఇకపై మాది కేవలం రక్షణెళి కాదు, శత్రువులు మా దాడి కోసం ఎదురుచూడాలని హెచ్చరించారు. అమెరికా ఆంక్షలను చైనా, రష్యా అంగీకరిం చలేదని, ఇతర దేశాలు కూడా ప్రతిఘటిస్తాయని ఆయన ధీమా వ్యక్తం చేశారు. ఇరాన్ సుప్రీం నేషనల్ సెక్యూరిటీ కౌన్సిల్ కార్యదర్శి మొహసెన్ రెజాయ్ మరింత ఘాటుగా స్పందించారు. అమెరికాకు సహకరించే ఏ దేశమైనా 'భూకంపం లాంటి' ప్రతీకారాన్ని ఎదుర్కోవాల్సి ఉంటుందని హెచ్చరించారు. పొరుగు దేశాలు సహకరిస్తే పర్షియన్ గల్ఫ్ లేదా హోర్ముజ్ జలసంధి నుంచి చుక్కనూనె కూడా బయటకు వెళ్లనివ్వబోమని తేల్చిచెప్పారు. మరోవైపు ఇరాన్ ఆర్థిక మంత్రి అలీ మదానీజాదేహ్ కూడా ఇదే తరహా వ్యాఖ్యలు చేశారు. అమెరికాకు మరో ఓటమి తప్పదు. వాషింగ్టన్ విధించిన కొత్త ఆంక్షలను ఎదుర్కోవ డానికి మా వద్ద రెండేళ్ల ప్రణాళిక ఉంది. ఇరాన్ ప్రజలు, దేశ అధికారుల సంకల్పాన్ని పరీక్షించడానికి వారు చేయగలిగిందంతా చేశారు. కానీ ప్రతిసారీ విఫలమయ్యారని యూఎస్‌కు కౌంటర్ ఇచ్చారు. 'ఆపరేషన్ ఎకనామిక్ అవుట్‌కాస్ట్' పేరిట 60 సంస్థలు, వ్యక్తులు, నౌకలపై అమెరికా ఆంక్షలు విధించింది. ఇరాన్ సైనిక కార్యకలాపాలు, పెట్రోలియం, పెట్రోకెమికల్ వాణిజ్యంతో సంబంధాలున్నాయని ఆరోపిస్తూ వాటిని ప్రకటించింది.

## ఉస్మాన్ నగర్‌లో టీడీపీ 'డోర్ టు డోర్' కార్యక్రమం


**రాజంపేట (ప్రజా సీమ):**

తెలుగుదేశం పార్టీ రాజంపేట పట్టణ నాయకుల ఆధ్వర్యంలో మంగళవారం రాజంపేట మున్సిపాలిటీ పరిధిలోని ఉస్మాన్ నగర్‌లో 'డోర్ టు డోర్' కార్యక్రమాన్ని నిర్వహించారు. అర్హత ఉన్నప్పటికీ ఇప్పటివరకు సంక్షేమ పథకాలు అందని లబ్ధిదారులు ఉంటే, వారు సంబంధిత వార్డు సచివాలయం లేదా ప్రభుత్వ అధికారులను సంప్రదించాలని నాయకులు సూచించారు. అర్హులైన ప్రతి ఒక్కరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు అందేలా అవసరమైన చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ప్రజలకు ప్రభుత్వం అందిస్తున్న సంక్షేమ పథకాలపై అవగాహన కల్పించడంతో పాటు, వారి సమస్యలను తెలుసుకుని పరిష్కారానికి కృషి చేయడమే 'డోర్ టు డోర్' కార్యక్రమం ప్రధాన ఉద్దేశమని నాయకులు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ నాయకులు డాక్టర్ నవీన్ కుమార్, పట్టణ అధ్యక్షుడు లక్ష్మీనారాయణ, యూనిట్ ఇన్‌చార్జ్ హరీష్‌తో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు. నాయకులు ఇంటింటికీ తిరుగుతూ గడిచిన రెండేళ్ల పాలనలో



ప్రభుత్వం అమలు చేసిన సంక్షేమ పథకాలు, చేపట్టిన అభివృద్ధి కార్యక్రమాలను ప్రజలకు వివరించారు.

## ప్రజల ఆరోగ్య భద్రతకు రాష్ట్ర ప్రభుత్వం పెద్దపీట





- టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ వెల్లడి
- 20వ వార్డులో ఉచిత క్షయ నిర్మూలన శిబిరం

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ప్రజల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం అధిక ప్రాధాన్యతనిస్తోందని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ పేర్కొన్నారు. మంగళవారం 20వ వార్డు పరిధిలోని త్యాగరాజు వీధిలో ఉచిత క్షయ నిర్మూలన శిబిరం (క్యాంప్) నిర్వహించారు. ఈ శిబిరాన్ని టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి, రాష్ట్ర విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారిలు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ క్షయవ్యాధి భయంకరమైంది కాదని, ముందుగానే గుర్తిస్తే నిర్మూలన సులువు అవుతుందన్నారు. ప్రజలు తరచూ ఆరోగ్య పరీక్షలు చేయించుకోవాలన్నారు. రాష్ట్ర ప్రజల ఆరోగ్యానికి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పెద్దపీట వేస్తున్నారని, మదనపల్లి నియోజకవర్గంలో ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా పెద్ద జబ్బులకు చికిత్స చేయించుకున్న పేద ప్రజలకు సీఎం సహాయనిధి చెక్కులు అందించి అండగా నిలుస్తున్నారని కొనియాడారు. ఇందులో భాగంగా వార్డులో ఉన్న ప్రజలందరికీ ఊపిరితిత్తులకు స్కానింగ్ తీసి వైద్యులు సూచనలు, సలహాలు అందించగా అవసరమైన వారికి మందులు పంపిణీ చేశారు.

## ఇన్ సర్వీస్ టీచర్లకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలి

- డీఈఓకి ఆపస్ నాయకుల వినతి

**మదనపల్లె (ప్రజా సీమ) :**

ఆపస్ ఆంధ్రప్రదేశ్ ఉపాధ్యాయ సంఘం (ఆపస్) ఆధ్వర్యంలో ఇన్ సర్వీస్ ఉపాధ్యాయులకు టెట్ నుంచి మినహాయింపునివ్వాలని మంగళవారం జిల్లా విద్యాశాఖ కార్యాలయంలో జిల్లా విద్యాశాఖ అధికారి సుబ్రహ్మణ్యంకి వినతి పత్రం అందజేశారు. ఈ సందర్భంగా జిల్లా సహా అధ్యక్షులు పచ్చర్ల సుధాకర్ మాట్లాడుతూ 30 నుంచి 35 సంవత్సరాలు సర్వీస్ చేసి నేడు మళ్లీ టీచర్ ఎలిజిబిలిటీ టెస్ట్(టెట్) ప్రభుత్వం ఏర్పాటు చేయడం చాలా బాధాకరమన్నారు. అదేవిధంగా సాధారణ టెట్ లాగా కాకుండా నిన్న విడుదలైన ప్రత్యేక టెట్ నందు అర్హత మార్కులను అన్ని వర్గాలకు సమాంతరంగా 60 మార్కులుగా చేయాలన్నారు. అదేవిధంగా 55 నుంచి 57 సంవత్సరాల వయసు గల ఉపాధ్యాయులు కంప్యూటర్ బేస్డ్ టెస్ట్ వలన చాలా ఇబ్బందులకు గురవుతారన్నారు. వీరికి ఆఫ్ లైన్లో పరీక్ష నిర్వహించాలన్నారు. అదేవిధంగా టెట్ రద్దుకు పార్లమెంట్లో చట్ట సవరణకు రాష్ట్ర ప్రభుత్వం కేంద్ర ప్రభుత్వంపై ఒత్తిడి తేవాలన్నారు. 2011 సంవత్సరం కంటే ముందు నియమితులైన ఉపాధ్యాయులందరూ టెట్లో అర్హత సాధించాలనడం చాలా బాధాకరమైనటు వంటి విషయమన్నారు. ఏ ప్రభుత్వ శాఖలోనూ లేనటువంటి పరీక్షా విధానాన్ని ఉపాధ్యాయులకు మాత్రమే నిర్వహించడం ఎంతవరకు సమంజసమన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం స్పందించి అర్హత మార్కులు తగ్గించాలని అదేవిధంగా పూర్తిగా టెట్ నుంచి



మినహాయించాలన్నారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షులు ఓబుల్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి జయపాల్ రెడ్డి, ఎస్. శ్రీనివాసులు, వేణుగోపాల్, నాగరాజు, కరుణాకర్, ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## నిస్వార్థ ప్రేమతో మనుషులను ప్రేమించే కుక్కలను కాపాడుకుందాం

**ప్రజాసీమ న్యూస్:**

నిస్వార్థ ప్రేమతో మనుషులను ప్రేమించే కుక్కలను కాపాడుకునే బాధ్యత ప్రతి ఒక్క జంతు ప్రేమికుల పై ఉంది. అంతర్జాతీయ కుక్కల దినోత్సవాన్ని ప్రతి సంవత్సరం ఆగస్టు 26 న జరుపుకుంటారు . అంతర్జాతీయ కుక్కల దినోత్సవం మొదటిసారిగా 2004లో స్థాపించబడింది. అంతర్జాతీయ కుక్కల దినోత్సవాన్ని 2004లో అమెరికన్ జంతు సంక్షేమ కార్యకర్త మరియు పెంపుడు జంతువుల జీవనశైలి నిపుణురాలు అయిన కొలీన్ పేజ్ స్థాపించారు. ఆమెకు 10 సంవత్సరాల వయస్సు ఉన్నప్పుడు ఆమె కుటుంబం స్థానిక జంతు ఆశ్రయం నుండి వారి మొదటి కుక్కను దత్తత తీసుకున్న రోజుకు గుర్తుగా ఆగస్టు 26వ తేదీని ఎంచుకున్నారు. పెంపుడు జంతువుల దుకాణాల నుండి కుక్కలను కొనుగోలు చేయడానికి బదులుగా వాటిని ఎక్కువ దత్తత తీసుకునేలా ప్రోత్సహించడానికి ప్రపంచవ్యాప్తంగా ఈ దినోత్సవాన్ని జరుపుకుంటారు. అంతర్జాతీయ కుక్కల దినోత్సవాన్ని జంతు సంక్షేమ న్యాయవాది మరియు పెంపుడు జంతువుల జీవనశైలి నిపుణుడు కొల్లెన్ పైజ్ స్థాపించారు. కుక్కలు మరియ చెవిటివారు లేదా వికలాంగులైన మానవులకు కుక్కలు చాలా సహాయం చేస్తాయి మరియు ఇది ఏదైనా తిరిగి ఇవ్వడానికి ఒక అవకాశం. ఈ రోజు అంతా ఓదార్పునిచ్చేందుకు, మనల్ని సురక్షితంగా ఉంచడానికి మరియు ప్రాణాలను కాపాడేందుకు నిస్వార్థంగా పనిచేసే ఈ అద్భుతమైన జంతువులకు నివాళి అర్పించడమే. కుక్క ప్రేమ మరియు విలువను అభినందించడానికి అంతర్జాతీయ కుక్కల దినోత్సవాన్ని జరుపుకుంటారు. జాతి, ఆకారం, పరిమాణం మొదలైన వాటితో సంబంధం లేకుండా అన్ని కుక్కలను జరుపుకోవడానికి ఈ రోజును జరుపుకుంటారు. పెంపుడు జంతువుల దుకాణాల నుండి కుక్కలను కొనడానికి బదులుగా, వాటిని దత్తత తీసుకునేలా ప్రజలను ప్రోత్సహించడానికి అంతర్జాతీయ కుక్కల దినోత్సవాన్ని కూడా జరుపుకుంటారు. మీరు ఈరోజు ఒక కుక్కను దత్తత తీసుకోవడం ద్వారా అంతర్జాతీయ కుక్కల దినోత్సవాన్ని జరుపుకోవచ్చు. కుక్కలు మన ఇళ్లను రక్షించడమే కాకుండా వాటిని నివసించడానికి కొంచెం సంతోషంగా మరియు వెచ్చగా ఉండే ప్రదేశంగా చేస్తాయి. మొదటి




అంతర్జాతీయ కుక్కల దినోత్సవాన్ని ఆగస్టు 26, 2004 న జరుపుకున్నారు . అంతర్జాతీయ కుక్కల దినోత్సవాన్ని జరుపుకోవడానికి మరొక మంచి మార్గం ఏమిటంటే మీకు నచ్చిన జంతు స్వచ్ఛంద సంస్థకు విరాళం ఇవ్వడం.

# 28న పుల్లంపేటకు ఎండోమెంట్ అధికారులు

## శ్రీ శాంతిలింగేశ్వర స్వామి ఆలయ అభివృద్ధిపై సమీక్ష

**పుల్లంపేట ప్రజాసీమ న్యూస్:**

పుల్లంపేట గ్రామంలో వెలసివున్న శ్రీ పర్వతవర్ధిని దేవి సమేత శ్రీ శాంతిలింగేశ్వర స్వామి దేవస్థానాన్ని ఈ నెల 28వ తేదీ శుక్రవారం ఉదయం 10.30 గంటలకు ఎండోమెంట్ అధికారులు సందర్శించనున్నట్లు ఆలయ ప్రధాన అర్చకులు చపాటి నాగరాజు స్వామి తెలిపారు. ఈ సందర్భంగా దేవస్థానం అభివృద్ధి, స్వామివారి ఆభరణాల వివరాలు, హుండీ లెక్కింపు తదితర అంశాలపై అధికారులు పరిశీలన చేపట్టనున్నట్లు తెలిపారు. ఆలయానికి సంబంధించిన పలు విషయాలపై సమీక్ష నిర్వహించనున్న నేపథ్యంలో గ్రామ ప్రజలు, ఆలయ అభివృద్ధి కమిటీ సభ్యులు పెద్ద సంఖ్యలో హాజరై కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ప్రధాన అర్చకులు నాగరాజు స్వామి కోరారు.

# డిజిటల్ పై విద్యుత్ బిల్లులు చెల్లించవచ్చు

## - విద్యుత్ శాఖ ఇంచార్జీ ఏఇ మైకల్ జాక్సన్

**వేంపల్లె ప్రజాసీమ:**



విద్యుత్ వినియోగదారులు సంప్రదాయ చెల్లింపు విధానాలకు బదులుగా డిజిటల్ విధానంలో విద్యుత్ బిల్లులను చెల్లించవచ్చని విద్యుత్ శాఖ ఇంచార్జీ ఏఈ మైకల్ జాక్సన్ సూచించారు. విద్యుత్ బిల్లులు చెల్లింపులను మరింత సులభతరం చేసే దిశగా భారత్ బిల్ పేమెంట్ సిస్టమ్ (బిబిపిఎస్)లో చేరినట్లు వెల్లడించారు. ఫోన్ పే, గూగుల్ పే, పేటిఎం తదితర డిజిటల్ యాప్ ల ద్వారా నేరుగా బిల్లులు చెల్లించే సౌకర్యం అందుబాటులోకి వచ్చినట్లు తెలిపారు. అలాగే సకాలంలో విద్యుత్ బిల్లులు చెల్లించి, విద్యుత్ శాఖకు సహకరించాలని విజ్ఞప్తి చేశారు.

# భక్తి శ్రద్ధలతో శ్రీగౌరిదేవి వ్రతం

## - అర్చకుడు ప్రసాద శర్మ నేతృత్వంలో విశేష పూజలు

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక బలిజ సంఘం వీధిలో వెలసిన శ్రీ గౌరిదేవి ఆలయంలో భక్తి శ్రద్ధలతో మంగళ గౌరి వ్రతం నిర్వహించినట్లు బలిజ సంఘం అధ్యక్షులు ఎన్.కులాయప్ప, కటిక చంద్రశేఖర్ లు వెల్లడించారు. మంగళవారం ఆలయంలోని అర్చకుడు శంకర మంచి ప్రసాద్ శర్మ నేతృత్వంలో అమ్మవారికి విశేష పూజలు నిర్వహించారు. అనంతరం భక్తులకు దర్శన భాగ్యాన్ని కల్పించారు. ఆలయంలో మహిళలు సాముహిక మంగళ గౌరి వ్రతం చేశారు. మహిళా మండలి అధ్యక్షురాలు కొత్తూరు రత్నాలమ్మ, కన్వీనర్ రాజారాం మాట్లాడుతూ పరాశక్తి పార్వతి దేవి స్వరూపమే మంగళ గౌరి అని తెలిపారు. మంగళ గౌరి వ్రతం ఆచరణ ద్వారా మహిళలకు సౌభాగ్యకరమైన ఐదవతనం(సుమంగళిత్వం) కళకాలం నిలుస్తుందని ప్రఘాడ నమ్మకమన్నారు. పది కాలల పాటు పచ్చగా ఉండాలని కోరుతూ ఈ వ్రతాన్ని అత్యంత భక్తి శ్రద్ధలతో ఆచారిస్తారన్నారు. ఈ కార్యక్రమంలో బలిజ సంఘం గౌరవాధ్యక్షులు కొత్తూరు రెడ్డయ్య, ఆరుశేర్ల రంగయ్య, ఉపాధ్యక్షులు యడాల రామచంద్ర, ఎద్దుల రామచంద్ర తదితరులు పాల్గొన్నారు.



# స్పెషల్ టెట్ అర్హత మార్కులు తగ్గించాలి ఇన్‌సర్వీస్ టీచర్లకు 90 నుంచి 60 మార్కులకుతగ్గించాలి:

## ఎస్టీయూ నేత సయ్యద్ సర్తాజ్ హుస్సేన్

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్, ఆగస్టు 25:**



ఇన్‌సర్వీస్ టీచర్ల కోసం ఏపీ పాఠశాల విద్యాశాఖ సోమవారం జారీ చేసిన ప్రత్యేక టెట్ నోటిఫికేషన్‌లో సాధారణ టెట్ మాదిరిగానే అర్హత మార్కులను నిర్ణయించడం సమంజసం కాదని రాష్ట్ర ఉపాధ్యాయ సంఘం (ఎస్టీయూ) పుల్లంపేట మండల అధ్యక్షుడు సయ్యద్ సర్తాజ్ హుస్సేన్ అన్నారు. ఈ మేరకు మంగళవారం ఆయన ఒక ప్రకటన విడుదల చేశారు. ఇన్‌సర్వీస్ టీచర్లు ఒకవైపు విద్యార్థులకు బోధన చేస్తూనే మరోవైపు టెట్ పరీక్షకు సిద్ధం కావాల్సి ఉండటంతో వారికి తగినంత సమయం అందుబాటులో ఉండటం లేదన్నారు. దీనికితోడు ఉపాధ్యాయుల వయస్సు, ఆరోగ్య పరిస్థితులు, ఆన్‌లైన్ పరీక్షలపై తగినంత ప్రాక్టీస్ లేకపోవడం వంటి అంశాలను ప్రభుత్వం పరిగణనలోకి తీసుకోవాలని కోరారు. ఈ నేపథ్యంలో అన్ని కేటగిరీల ఇన్‌సర్వీస్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ అర్హత మార్కులను 90 నుంచి 60 మార్కులకు తగ్గించాలని ప్రభుత్వాన్ని విజ్ఞప్తి చేశారు. పక్క రాష్ట్రం తమిళనాడు ప్రభుత్వం సీనియర్ టీచర్లకు టెట్ పరీక్షను రద్దు చేసే నిర్ణయం తీసుకుందని సర్తాజ్ హుస్సేన్ తెలిపారు. అలాగే మేఘాలయ రాష్ట్రంలో ఇన్‌సర్వీస్ టీచర్లకు అర్హత మార్కులను 61గా నిర్ణయించిన విషయాన్ని ప్రస్తావించారు. ఇతర రాష్ట్రాల్లో ఇన్‌సర్వీస్ టీచర్ల పరిస్థితులను పరిగణనలోకి తీసుకుంటున్న నేపథ్యంలో ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం కూడా సీనియర్ ఉపాధ్యాయులకు ప్రత్యేక టెట్ పరీక్షను రద్దు చేయాలని, అది సాధ్యం కాని పక్షంలో కనీసం అర్హత మార్కులను తగ్గించి ఉపాధ్యాయులకు వెసులుబాటు కల్పించాలని ఆయన కోరారు.

# కాకినాడ ఘటనపై తిరుపతి జిల్లా పుల్లంపేట పోలీస్ స్టేషన్‌లో బిజెపి వినతిపత్రం





**పుల్లంపేట,(ప్రజా సీమ)**

కాకినాడలో ఇటీవల చోటుచేసుకున్న ఘటనపై సమగ్ర విచారణ జరిపి, బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ తిరుపతి జిల్లా పుల్లంపేట పోలీస్ స్టేషన్‌లో బిజెపి నాయకులు మరియు కార్యకర్తలు ఫిర్యాదు (అర్జీ) అందజేశారు.?ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిజెపి పిలుపుమేరకు ఈ వినతిపత్రం అందజేసే కార్యక్రమాన్ని నిర్వహించారు. భవిష్యత్తులో రాష్ట్రంలో ఎక్కడా ఇలాంటి ఘటనలు పునరావృతం కాకుండా రాష్ట్ర ప్రభుత్వం, పోలీస్ శాఖ తక్షణమే స్పందించి కఠినమైన చట్టపరమైన చర్యలు తీసుకోవాలని, ప్రజలకు రక్షణ కల్పించాలని వారు కోరారు.?ఈ సందర్భంగా పుల్లంపేట బిజెపి మండల అధ్యక్షుడు కమలాపురం మనోహర్ రెడ్డి మాట్లాడుతూ -- కాకినాడలో జరిగిన సంఘటన అత్యంత దారుణమైనదని, దీనిని తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. సమాజంలో శాంతి భద్రతలకు విఘాతం కలిగించేలా ప్రవర్తించే ఇటువంటి శక్తుల పట్ల ప్రజలు అవగాహనతో, ధైర్యంగా వ్యవహరించాలని పిలుపునిచ్చారు.

సమాజంలో ఎలాంటి అనుమానాస్పద లేదా దారుణ సంఘటనలు జరిగినా ప్రజలు భయపడకుండా వెంటనే పోలీసుల దృష్టికి తీసుకెళ్లాలని సూచించారు. సమయానికి సమాచారం అందిస్తే ఎంతో మంది అమాయకుల ప్రాణాలను కాపాడే అవకాశం ఉంటుందన్నారు. ఇటువంటి సంఘటనల వల్ల దేశ శాంతి భద్రతలతో పాటు సమాజంలో శాంతియుత వాతావరణం దెబ్బతినే ప్రమాదం ఉందన్నారు.?ఈ కార్యక్రమంలో హిందూ సంఘాలు కార్యకర్తలు బిజెపి మండల అధ్యక్షుడు కమలాపురం మనోహర్ రెడ్డి, ప్రధాన కార్యదర్శి భరత్, ఎస్సీ మోర్చా అధ్యక్షుడు నాగరాజు, సీనియర్ నాయకులు కంబాల శ్రీనివాసులు తో పాటు పలువురు బిజెపి నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# అన్నదాతల సమస్యలు పట్టని కూటమి ప్రభుత్వం

## - డి-ఫారం పట్టాలకు 1బి మంజూరు చేయాలి
## - రీసర్వే త్వరగా పూర్తిచేసి పాస్ పుస్తకాల అందించాలి
## - వైసిపి నియోజకవర్గం రైతు విభాగం అధ్యక్షులు జన్నే రాజేంద్రనాయుడు

**మదనపల్లె (ప్రజా సీమ) :**



ఏపీలోని కూటమి ప్రభుత్వం అన్నదాతల సమస్యలను గాలికొదిలేసిందని మదనపల్లి నియోజకవర్గం వైఎస్సార్సీపీ రైతు విభాగం అధ్యక్షులు జన్నే రాజేంద్రనాయుడు ఆరోపించారు. మంగళవారం మదనపల్లి పట్టణంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా జరుగుతున్న భూములు రీసర్వే గందరగోళంగా ఉందన్నారు. ఈ సర్వే ఎప్పుడు పూర్తవుతుందో, పాసు పుస్తకాలు ఎప్పుడు ఇస్తారో అని రైతులు ఆందోళన వ్యక్తం చేస్తున్నారన్నారు. డి-ఫారము పట్టాలకు 1(బి)లు రెండు సంవత్సరములు నుంచి రావడం లేదని, కొన్ని ఏళ్ల నుండి డి-ఫారము పట్టాలు ఉన్నప్పటికీ ఎందుకు 1(బి)లు నిలిపివేశారని సూటిగా ప్రశ్నించారు. 1(బి)లు లేకపోవడం వల్ల రైతులు బ్యాంకుల నుండి రుణాలు పొందలేకపోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. రైతులు సాగుచేసిన పంటలకు ధరలు లేక నష్టాలు ఊబిలో కూరుకుపోయారని ,వారిని పట్టించుకొనేనాధుడే లేరని విమర్శించారు. గతంలో మాజీ ముఖ్యమంత్రి జగన్మోహన్ రెడ్డి ఫోటోను పాసుపుస్తకములలో ముద్రిస్తే మీ భూములని కొట్టేస్తున్నారని ఎన్నికల ముందు దుష్ప్రచారం చేశారని విమర్శించారు. మీరు ఫోటోలు పెట్టకుండానే భూములు లాగేసుకోవాలనే కుట్రలు పన్నుతున్నారనే అనుమానాలని రైతులు వ్యక్తం చేస్తున్నారన్నారు. ఎక్కడో ఒక్కచోట పాసుపుస్తకములు ఇచ్చేసి దాన్ని రాష్ట్రమంతా ప్రచారం చేస్తున్నారని ,రాష్ట్రంలోని రైతులందరికీ పాసుప్తుకాలు ఎప్పుడు ఇస్తారో సమాధానం చెప్పాలన్నారు. ఇప్పటికైనా ప్రభుత్వం డి ఫారం పట్టాలకు 1బి మంజూరు చేయాలని, అదేవిధంగా రైతన్నల సమస్య పరిష్కరించాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్ర మంలో ఎ.భాస్కర్ ,జి.గంగాధర్ ,జి.రెడ్డి ప్రసాద్,జి.గంగులప్ప,కే.భాస్కర్ నాయుడు,కే.సురేంద్ర తదితరులు పాల్గొన్నారు.

# నేతన్న సేవలో రెండో విడత నిధులు సత్వరమే జమ చేయాలి

## - చేనేతరంగం అభివృద్ధికి ప్రభుత్వాలు చొరవ చూపాలి
## - చేనేత నాయకులు ఓర్సు వీరభాస్కర్ డిమాండ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**




నేతన్న సేవలో పథకం రెండో విడత నిధులను వెంటనే విడుదల చేయాలని, చేనేత రంగాన్ని ప్రభుత్వాలు ఆదుకోవాలని ఇండియన్ ప్రజా కాంగ్రెస్ పార్టీ చేనేత ఓబీసీ విభాగం జాతీయ ప్రధాన కార్యదర్శి ఓర్సు వీరభాస్కర్ డిమాండ్ చేశారు. మంగళవారం మార్వ్వారి వీధి, శీనా టీ స్టాల్ ఎదురుగా గల మదనపల్లి ప్రెస్ క్లబ్ నందు ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో చేనేత విభాగం అన్నమయ్య జిల్లా అధ్యక్షులు సాదినేని రమేష్ నాయుడు, బి.కొత్తకోట మండల అధ్యక్షులు యర్రమద్దు బయ్యారెడ్డి, మదనపల్లె పట్టణ ఉపాధ్యక్షులు వంశీలతో కలసి ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఓర్సు వీరభాస్కర్ మాట్లాడుతూ రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం ఏర్పాటైన తర్వాత చేనేత కార్మికులకు నేతన్న సేవలో పథకం అమలు చేసి ఆదుకుంటామని హామీ ఇచ్చారన్నారు. అందులో భాగంగా జాతీయ చేనేత దినోత్సవాన్ని పురస్కరించుకొని ఆగష్ట్ 7న నేతన్న సేవలో పథకం అమలు చేసి చేనేత కార్మికుల ఖాతాల్లో రూ.25 వేలు జమచేసిందన్నారు. దీనిని తాము స్వాగతిస్తున్నామని, అయితే ఈ పథకంలో చాలామంది అర్హులకి లబ్ధి చేకూరలేదని, చేనేత రంగంతో సంబంధం లేని వారికి నిధులు జమయ్యాయని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో పథకంలో అవకతవకలు చోటుచేసుకున్నాయని చేనేత సంఘాల నాయకులు, కార్మికులు పెద్దఎత్తున నిరసనలు చేపట్టారు. దీనిపై రాష్ట్ర ప్రభుత్వం స్పందించి నిజమైన చేనేత కార్మికులను గుర్తించాలని సంబంధిత అధికారులు ఆదేశించింది. దీంతో అధికారులు నిజమైన చేనేత కార్మికులను గుర్తించి అర్హులైన జాబితాను సిద్ధం చేసి ప్రభుత్వానికి పంపించారన్నారు. ఆగష్ట్ 20వ తేదీ రెండో విడత నిధులు జమచేస్తామని ప్రభుత్వం తెలిపిందన్నారు. కావున సత్వరమే నేతన్న సేవలో పథకాన్ని రెండో విడత నిధులు జమచేసి చేనేత కార్మికులను ఆదుకోవాలని విజ్ఞప్తి చేశారు.

# కోర్టు మానిటరింగ్ సిస్టంకు జాతీయస్థాయి గుర్తింపు

## - జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి ఆలోచనతో సరికొత్త సాంకేతిక రూపకల్పన
## - కేసుల వేగవంతమైన విచారణకు సరికొత్త బాటలు
## - టెక్నాలజీ సభా ఎక్సలెన్స్ అవార్డును స్వయంగా అందుకున్న ఎస్పీ

**మదనపల్లె (ప్రజా సీమ) :**



అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ శాంతిభద్రతల పరిరక్షణతో పాటు న్యాయవిచారణ ప్రక్రియలో సాంకేతికతను జోడించి రూపొందించిన కోర్టు మానిటరింగ్ సిస్టమ్ (సీఎంఎస్) యాప్‌కు జాతీయస్థాయిలో అరుదైన గౌరవం దక్కింది. రాజస్థాన్‌లోని జైపూర్‌లో ప్రముఖ జాతీయ మీడియా సంస్థ ది ఇండియన్ ఎక్స్‌ప్రెస్ గ్రూప్ (ఎక్స్‌ప్రెస్ కంప్యూటర్) ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రతిష్టాత్మక టెక్నాలజీ సభా ఎక్సలెన్స్ అవార్డ్స్-2026 సదస్సులో జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి పాల్గొని ఈ అవార్డును స్వయంగా అందుకున్నారు. సాధారణంగా పోలీసులకు క్షేత్రస్థాయి విధులతోపాటు కోర్టు సమన్లు, వారెంట్ల అమలు మరియు సాక్షుల హాజరును పర్యవేక్షించడం ఎంతో శ్రమతో కూడుకున్న పని. ఈ ప్రక్రియ మొత్తాన్ని సులభతరం చేసేందుకు జిల్లా ఎస్పీ ఆలోచనల నుంచి సిఎంఎస్ యాప్ పురుడుపోసుకుంది. కోర్టు విధుల పర్యవేక్షణను డిజిటలైజ్ చేయడం ద్వారా పోలీస్ సిబ్బందిపై పనిభారం గణనీయంగా తగ్గింది. ఈ సరికొత్త వ్యవస్థ ద్వారా సమన్లు, వారెంట్ల జారీ ప్రక్రియను ఎప్పటికప్పుడు ఆన్‌లైన్‌లో సూక్ష్మంగా పర్యవేక్షించే వీలు కలిగింది. సాక్షుల హాజరు క్రమబద్ధం కావడంతో కోర్టుల్లో విచారణలు వేగవంతం అవుతున్నాయి. ఇది నేరస్థులకు సకాలంలో చట్టపరమైన శిక్షలు పడేలా చేయడమే కాకుండా, బాధితులకు త్వరితగతిన న్యాయం అందించడంలో కీలకంగా మారింది. డిజిటల్ గవర్నెన్స్‌ను పటిష్ఠ పరచడం, ప్రజాసేవలను సులభతరం చేయడం మరియు కేసుల విచారణలో విలువైన సమయాన్ని, మానవ వనరులను ఆదా చేయడంలో సాధించిన విశేష ఫలితాలను పరిగణనలోకి తీసుకుని జాతీయ స్థాయి జ్యూరీ ఈ ప్రాజెక్టును అవార్డుకు ఎంపిక చేసింది. దీనిపై జిల్లా ఎస్పీ ధీరజ్ కునుబిల్లి మాట్లాడుతూ జిల్లా ప్రజల రక్షణ, న్యాయవ్యవస్థ బలోపేతం కోసం నిరంతరం శ్రమిస్తున్న జిల్లా పోలీసు అధికారులు, సిబ్బంది యొక్క సమిష్టి కృషికే ఈ జాతీయ స్థాయి గుర్తింపు దక్కిందని పేర్కొన్నారు. జాతీయ వేదికపై అన్నమయ్య జిల్లా పోలీస్ శాఖ ప్రతిష్టను అగ్రస్థానంలో నిలిపిన ఎస్పీకి మదనపల్లెలోని జిల్లా పోలీస్ ప్రధాన కార్యాలయంలో జిల్లా అదనపు ఎస్పీ (పరిపాలన) ఎం.వెంకటాద్రి, జిల్లాలోని పోలీసు అధికారులు, సిబ్బంది ఎస్పీకి శుభాకాంక్షలు తెలియజేశారు.

# కూటమి ప్రభుత్వ కుట్రలను తిప్పి కొడదాం





- స్థానిక సంస్థల ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా పనిచేయండి
- ఎమ్మెల్యేలు,ఇన్‌చార్జుల కు వైసిపి అధినేత జగన్ దిశానిర్దేశం
- రాజంపేట ఎంపీ మిథున్ రెడ్డితో కలిసి హాజరైన ఎస్.నిసార్ అహమ్మద్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

సిఎం చంద్రబాబు నాయుడు సారధ్యంలోని కూటమి ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికలలో గెలవడానికి ఎలాంటి కుయుక్తులైన పన్నుతుందని, సమర్ధవంతంగా ఎదుర్కొని ధీటైన అభ్యర్థులను నిలపడానికి సిద్ధంగా వుండాలని వైయస్సార్ సిపి అధినేత,మాజీ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారు.తాడేపల్లిలోని పార్టీ కేంద్ర కార్యాలయంలో వైఎస్ఆర్‌సీపీ అధినేత,మాజీ సీఎం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి ఆధ్వర్యంలో నియోజకవర్గ ఇంచార్జ్‌లు, ఎమ్మెల్యేలతో జరిగిన అత్యున్నత స్థాయి సమావేశంలో వైఎస్సార్సీపీ లోక్‌సభ ఫ్లోర్ లీడర్,రాజంపేట ఎంపీ పెద్దిరెడ్డి వెంకట మిథున్ రెడ్డితోకలిసి మదనపల్లె వైయస్సార్సిపి సమన్వయకర్త ఎస్.నిసార్ అహమ్మద్ పాల్గొన్నారు.సమావేశం అనంతరం ఎస్.నిసార్ అహమ్మద్ మీడియాతో మాట్లాడుతూ ఈ కార్యక్రమంలో వైయస్సార్ సిపి అధినేత జగన్మోహన్ రెడ్డి చేసిన సూచనలు సలహాలు మేరకు స్థానిక సంస్థల ఎన్నికలలో కూటమి ప్రభుత్వానికి చెక్ పెట్టెవిధంగా వ్యవహరిస్తామని తెలియజేశారు.స్థానిక సంస్థల ఎన్నికలు స్వేచ్ఛగా,నిష్పక్షపాతంగా జరిగితే కూటమి ప్రభుత్వానికి వ్యతిరేకంగా ప్రజలు స్పష్టమైన తీర్పు ఇస్తారని,ఆ మేరకు అన్నిరకాల సర్వేల ద్వారా తెలుస్తోందని జగన్మోహన్ రెడ్డి తెలిపారని వెల్లడించారు. స్థానిక ఎన్నికలను నేతలు ఆషామాషీగా తీసుకోవద్దని సూచించారని,ఇవి కేవలం గెలుపోటములకు సంబంధించిన ఎన్నికలు కావని,మన కార్యకర్తల కోసం నిలబడాల్సిన ఎన్నికలుని జగన్మోహన్ రెడ్డి దిశానిర్దేశం చేశారని తెలిపారు.అయితే చంద్రబాబునాయుడు ఎన్నికలను నిష్పక్షపాతంగా జరగనివ్వరని,అందుకు తగినట్లుగా వ్యవహరిస్తామని తెలిపారు.స్థానిక సంస్థల ఎన్నికల్లో బలమైన అభ్యర్థులను నిలబెడతాం,పోటీ లేకుండా ఏకగ్రీవాలకు ఎట్టి పరిస్థితుల్లోనూ ఆస్కారం ఉండకూడదని జగన్మోహన్ రెడ్డి,పెద్దాయన పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి,రాజంపేట ఎంపి మిథున్ రెడ్డి ఆదేశాలు,సూచనలు మేరకు ఎన్నికలలో ధీటైన అభ్యర్థులు నిలపడం పక్కా అని తెలియజేశారు. ఈ కార్యక్రమానికి వైసిపి నాయకులు చిప్పిలి మల్లికార్జున రెడ్డి,కొత్తపల్లి నాగార్జున నాయుడులు సైతం హాజరయ్యారు.

# చెస్ పోటిల్లో రాష్ట్రస్థాయి ఐదోస్థానం

- కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక శ్రీచైతన్య ఉన్నత పాఠశాలకు చెందిన విధ్యార్థిని తలారి తను, చెస్ పోటిల్లో రాష్ట్రస్థాయి ఐదోస్థానాన్ని కైవసం చేసుకున్నట్లు కరస్పాండెంట్ బండ్రెడ్డి చక్రపాణిరెడ్డి అన్నారు. మంగళవారం ఆ పాఠశాల ఆవరణలో విధ్యార్థిని తలారి తను పట్ల కరస్పాండెంట్ అభినందించారు. గుంటూరులో నిర్వహించిన ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ర్యాంకింగ్ చెస్ టోర్నమెంట్ పోటిల్లో వివిధ ప్రాంతాల నుంచి పలువురు ప్రతిభావంతులైన క్రీడాకారులు పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ తమ పాఠశాల పదోతరగతి చదువుతున్న విద్యార్థిని ఈ పోటిల్లో పాల్గొని తన ప్రతిభతో రాష్ట్రస్థాయిలోనే ఐదోస్థానాన్ని సాధించడం హర్షణీయమన్నారు. చిన్న వయసులోనే చెస్ పై ఆశక్తి పెంచుకొని నిరంతర సాధనతో ఈ ఘనత సాధించడం పాఠశాల కు గర్వకారణం అన్నారు. ఈ విజయం ఇతర విధ్యార్థులకు ఆదర్శంగా నిలుస్తోందని, పట్టుదల, ఆత్మవిశ్వాసంతో ఎదైనా సాధించవచ్చని అభిప్రాయపడ్డారు. చదువుతో పాటు క్రిడల్లో గుర్తింపు సాధించే దిశగా తమ పాఠశాల కృషి చేస్తున్నట్లు వెల్లడించారు. అలాగే పాఠశాల డైరెక్టర్లు చేతన్ రెడ్డి, చైతన్యరెడ్డి, ఉపాధ్యాయుల బృందం విధ్యార్థిని ని అభినందించారు.



# విద్యార్థులు పట్టుదలతో చదివి జీవిత సవాళ్లను ఎదుర్కోవాలి





- ఆదిత్య ఇంజనీరింగ్ కళాశాలలో అవగాహన సదస్సు
- ముఖ్య అతిథిగా హాజరైన స్వామి అనుపమానంద జీ మహరాజ్

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పుంగనూరు రోడ్డులోని ఆదిత్య కాలేజ్ ఆఫ్ ఇంజినీరింగ్,మదనపల్లెలో నూతనంగా చేరిన మొదటి బి.టెక్ విద్యార్థుల ఇండక్షన్ ప్రోగ్రాంలో భాగంగా "హౌ టు బిల్డ్ సెల్ఫ్ కాన్ఫిడెన్స్" (స్వీయ విశ్వాసాన్ని ఎలా పెంపొందించుకోవాలి) అనే అంశంపై మంగళవారం ప్రేరణాత్మక ప్రసంగాన్ని నిర్వహించారు.కె.ఈశ్వర్ రెడ్డి స్వాగత ప్రసంగం అందించారు.ముఖ్య అతిథి స్వామి అనుపమానంద జీ మహరాజ్ విద్యార్థులను ఉద్దేశించి స్ఫూర్తిదాయకంగా ప్రసంగిస్తూ,ఆత్మవిశ్వాసం విజయానికి ప్రాథమిక పునాది అని పేర్కొన్నారు.విద్యార్థులు తమపై తాము విశ్వాసం కలిగి,స్పష్టమైన లక్ష్యాలను నిర్దేశించుకుని,క్రమశిక్షణతో వాటిని సాధించేందుకు నిరంతరం కృషి చేయాలని సూచించారు.తన ప్రసంగంలో స్వామి వివేకానంద బోధనలు మరియు సూక్తులకు ప్రత్యేక ప్రాధాన్యతనిస్తూ యువత తమ అంతర్గత శక్తిని గుర్తించి,ధైర్యంగా జీవిత సవాళ్లను ఎదుర్కోవాలని సూచించారు."ఎ రైజ్,అవేక్ అండ్ స్టాప్ నాట్ అంటిల్ ది గోల్ ఇస్ రీచ్డ్" అనే స్వామి వివేకానంద సందేశాన్ని ప్రస్తావిస్తూ,విద్యార్థులు తమ లక్ష్యాలను సాధించే వరకు నిరంతర ప్రయత్నాన్ని కొనసాగించాలని పిలుపునిచ్చారు.అలాగే "అల్ ది పవర్ ఇస్ విత్తిన్ యు ; యు కెన్ డూ ఎనీ థింగ్ అండ్ ఎవరీథింగ్" అనే స్వామి వివేకానంద ప్రసిద్ధ సందేశాన్ని ఉదహరిస్తూ ప్రతి విద్యార్థిలో అపారమైన సామర్థ్యం దాగి ఉందని,ఆ సామర్థ్యాన్ని గుర్తించి సానుకూల ఆలోచన, ఆత్మవిశ్వాసం మరియు పట్టుదలతో ముందుకు సాగాలని తెలిపారు.ఇతరులతో పోల్చుకోవడం కంటే తమ స్వంత ప్రతిభను గుర్తించి,ప్రతిరోజూ తమను తాము మెరుగుపరుచుకోవాలని విద్యార్థులకు సూచించారు.వైఫల్యాలను చూసి నిరుత్సాహపడకుండా,వాటిని విజయానికి అవసరమైన అనుభవాలుగా స్వీకరించాలన్నారు.విద్యార్థులు జ్ఞానాన్ని సంపాదించడంతోపాటు,సేవాభావం,నైతిక విలువలు,క్రమశిక్షణ మరియు దేశభక్తిని పెంపొందించుకుని సమాజానికి ఉపయోగపడే బాధ్యతాయుతమైన పౌరులుగా ఎదగాలని ఆకాంక్షించారు. కళాశాల డైరెక్టర్ డాక్టర్ ఎస్.రామలింగారెడ్డి సభను ఉద్దేశించి మాట్లాడుతూ విద్యార్థులు ఇంజినీరింగ్ విద్యను కేవలం డిగ్రీ సాధించే మార్గంగా కాకుండా తమ జ్ఞానం,నైపుణ్యాలు మరియు వ్యక్తిత్వాన్ని అభివృద్ధి చేసుకునే గొప్ప అవకాశంగా భావించాలని సూచించారు.ప్రతి విద్యార్థి తనలోని ప్రతిభను గుర్తించి,ఆత్మవిశ్వాసంతో ముందుకు సాగాలని,జీవితంలో ఎదురయ్యే సవాళ్లను సానుకూల దృక్పథంతో స్వీకరించాలన్నారు.కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రాయుడు విద్యార్థులను ఉద్దేశించి మాట్లాడుతూ ఇంజినీరింగ్ విద్యార్థులకు సాంకేతిక పరిజ్ఞానంతో పాటు కమ్యూనికేషన్ నైపుణ్యాలు,క్రమశిక్షణ,నాయకత్వ లక్షణాలు మరియు ఆత్మవిశ్వాసం ఎంతో అవసరమని పేర్కొన్నారు.విద్యార్థులు తరగతి గది విద్యతోపాటు వివిధ సహపాఠ్య మరియు పాఠ్యేతర కార్యక్రమాల్లో చురుకుగా పాల్గొని తమ సమగ్ర వ్యక్తిత్వాన్ని తీర్చిదిద్దుకోవాలని సూచించారు.అనంతరం హెచ్ అండ్ ఎస్ విభాగాధిపతి డాక్టర్ టి.అమరనాథ రెడ్డి మాట్లాడుతూ నూతన విద్యార్థులు కళాశాల వాతావరణానికి సులభంగా అలవాటు పడటంతోపాటు,తమ వ్యక్తిగత మరియు వృత్తిపరమైన అభివృద్ధికి అవసరమైన నైపుణ్యాలను పెంపొందించుకోవాలని తెలిపారు.విద్యార్థుల సమగ్ర వికాసానికి ఇండక్షన్ కార్యక్రమాలు ఎంతో దోహదపడతాయని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో అధ్యాపకులు వై.అరుణ్ కుమార్ రెడ్డి,డాక్టర్ కె.వెంకటరమణ మరియు విద్యార్థులు పాల్గొన్నారు

# వృద్ధాశ్రమంలో మధర్ థెరిస్సా జయంతి

- ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఉషశ్రీ

**వేంపల్లె ప్రజాసీమ:**

స్థానిక అమ్మ అనాధ వృద్ధాశ్రమంలో మధర్ థెరిస్సా జయంతి వేడుకలను నిర్వహించినట్లు ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ డా.ఉషశ్రీ వెల్లడించారు. మంగళవారం కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ ఆధ్వర్యంలో హెల్పింగ్ హార్ట్స్ ద్వారా సేవా కార్యక్రమాన్ని నిర్వహించారు. అనాధ వృద్ధులకు అన్నదానం, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ప్రిన్సిపాల్ మాట్లాడుతూ విధ్యార్థులు మానవత మూర్తి మధర్ థెరిస్సా ని ఆదర్శంగా తీసుకుని సేవల్లో పాల్గొనాలని కోరారు. సేవా కార్యక్రమాల ద్వారా మానవత విలువలు పెంపొందుతాయని తెలిపారు. ఈ కార్యక్రమంలో ఉమెన్ ఎంపవర్మెంట్ సెల్ కోఆర్డినేటర్లు సాజీయ బేగం, హరిత, అధ్యాపకులు, విధ్యార్థులు తదితరులు పాల్గొన్నారు.




# పొలం పిలుస్తోందితో రైతులకు అవగాహన

- వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

పొలం పిలుస్తోంది కార్యక్రమం ద్వారా రైతులకు అవగాహన కల్పించినట్లు వేంపల్లె మండల వ్యవసాయ అధికారి బాల గంగాధర్ రెడ్డి వెల్లడించారు. మంగళవారం మండలంలోని కత్తులూరు, తాళ్లపల్లి గ్రామాల్లోని రైతులతో కలిసి పంట పొలాలను పరిశీలించారు. అనంతరం పంట దిగుబడి, పంట రక్షణకు తదితర అంశాలపై సలహాలు సూచనలు చేశారు. ప్రతి రైతు విశిష్ట గుర్తింపు సంఖ్య నమోదు చేసుకోవాలని, వివిధ రకాల పథకాలు లబ్ది పొందేందుకు 11 అంకెల విశిష్ట సంఖ్యను కలిగి ఉండాలన్నారు. ప్రస్తుత ఎల్ నినో ప్రభావ దృష్ట్యా తక్కువ నీటితో ఆరుతడి పంటల సాగు చేయాలని, ప్రకృతి వ్యవసాయ పద్దతులు అవలంబించాలని, ఈ పంట నమోదు తప్పనిసరిగా నమోదు చేసుకోవాలని సూచించారు. ఈ కార్యక్రమంలో రైతు సేవ కేంద్రాల సిబ్బంది, ప్రకృతి వ్యవసాయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.



# డిగ్రీ, పీజీ విద్యార్థులకు క్రికెట్ టోర్నమెంట్

- ప్రొద్దుటూరులో ఆగస్టు 29 నుంచి 31 వరకు పోటీలు..
- విజేత జట్టుకు రూ.30 వేలు
- టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**

జాతీయ క్రీడా దినోత్సవాన్ని పురస్కరించుకుని కడప జిల్లా టీఎన్ఎస్ఎఫ్ ఆధ్వర్యంలో పులివెందుల నియోజకవర్గంలోని డిగ్రీ, పీజీ విద్యార్థులకు క్రికెట్ టోర్నమెంట్ నిర్వహించనున్నట్లు టీఎన్ఎస్ఎఫ్ జిల్లా ఉపాధ్యక్షుడు వేణుగోపాల్ రెడ్డి, జిల్లా కార్యదర్శి యాసిన్ తెలిపారు. ఆగస్టు 29, 30, 31 తేదీల్లో ప్రొద్దుటూరు పాలిటెక్నిక్ కళాశాల మైదానంలో ఈ పోటీలు నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. టోర్నమెంట్‌లో 16 జట్లకు మాత్రమే అవకాశం కల్పించనున్నట్లు తెలిపారు. విజేత జట్టుకు రూ.30 వేలు, రన్నరప్ జట్టుకు రూ.20 వేల నగదు బహుమతి అందజేయనున్నట్లు చెప్పారు. ఆయా కళాశాలల ప్రిన్సిపాల్ లేదా కరస్పాండెంట్ అనుమతి తప్పనిసరిగా ఉండాలని, ముందుగా నమోదు చేసుకున్న జట్లకు ఫస్ట్ కమ్ ఫస్ట్ సర్వ్ ప్రాతిపదికన అవకాశం కల్పిస్తామని తెలిపారు.విద్యార్థుల్లో క్రీడా ప్రతిభను ప్రోత్సహించడంతోపాటు క్రమశిక్షణ, జట్టుస్ఫూర్తి, నాయకత్వ లక్షణాలు, ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించేందుకు టోర్నమెంట్ నిర్వహిస్తున్నట్లు పేర్కొన్నారు. డిగ్రీ, పీజీ కళాశాలల విద్యార్థులు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని వారు కోరారు. రిజిస్ట్రేషన్, ఇతర వివరాలకు 7893447784, 9581965939, 6303254192 నంబర్లలో సంప్రదించాలని సూచించారు.



# మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం దేశ సమగ్రతకు గొడ్డలిపెట్టు

- ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి

**వేంపల్లె ప్రజాసీమ:**



మహారాష్ట్ర ప్రభుత్వ నిర్ణయం దేశ సమగ్రతకు గొడ్డలిపెట్టు అని ఏపిసిసి మీడియా ఛైర్మన్ డా.తులసిరెడ్డి ధ్వజమెత్తారు. ఆటోలు, టాక్సీ నడుపుకునే ప్రతి ఒక్కరూ తప్పనిసరిగా మరాఠీభాష రావలంటూ మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వం ఆదేశాలు జారీ చేయడం అత్యంత విచారకరం అన్నారు. పాకిస్తాన్ కు, మహారాష్ట్రలోని బిజెపి ప్రభుత్వానికి తేడా ఏమిటి అని ప్రశ్నించారు. ఈ ఆదేశాలు వెంటనే ఉపసంహరించుకోవాలని తులసిరెడ్డి డిమాండ్ చేశారు. అలాగే రైతు ఉద్యమనేత, రైతు బాంధవుడు, భారతీయ కిసాన్ సభ ఉపాధ్యక్షుడు, సిపిఎం సీనియర్ నేత కామ్రేడ్ సారంపల్లి మల్లారెడ్డి మృతి విచారకరం అన్నారు. ఈ కార్యక్రమంలో ప్రసాద్ గౌడ్, విజయ భాస్కర్, అమర్నాథరెడ్డి, ఉత్తన్న, రవీంద్రారెడ్డి, రమణ, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

# రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు టీ. కమ్మపల్లె విద్యార్థిని ఎంపిక

ఉమ్మడి కడప జిల్లా ఎంపికల్లో ప్రతిభ కనబర్చిన ఎస్. హమీదా

**పుల్లంపేట, ప్రజాసీమ న్యూస్, ఆగస్టు 25:**



పుల్లంపేట మండల పరిధిలోని టీ. కమ్మపల్లె జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలకు చెందిన విద్యార్థిని ఎస్. హమీదా రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలకు ఎంపికైనట్లు పాఠశాలప్రధానోపాధ్యాయుడు షిబకతుల్లా, పీడీ నాగరాజు ఒక ప్రకటనలో తెలిపారు.ఇటీవల పుల్లంపేట ఏపీ మోడల్ స్కూల్‌లో నిర్వహించిన ఉమ్మడి కడప జిల్లా సాఫ్ట్‌బాల్ జట్ల ఎంపిక పోటీల్లో సబ్ జూనియర్ బాలికల విభాగంలో హమీదా అద్భుత ప్రతిభ కనబర్చి రాష్ట్రస్థాయికి ఎంపికైనట్లు పేర్కొన్నారు.రాష్ట్రస్థాయి సాఫ్ట్‌బాల్ పోటీలు సెప్టెంబర్ 11, 12 తేదీల్లో విజయనగరం జిల్లా బొబ్బిలిలోజరగనున్నాయని, ఈ పోటీల్లో హమీదా పాల్గొని జిల్లాకు ప్రాతినిధ్యం వహించనుందని తెలిపారు.టీ. కమ్మపల్లె పాఠశాల విద్యార్థిని రాష్ట్రస్థాయి పోటీలకు ఎంపిక కావడంతో పాఠశాల ఉపాధ్యాయులు, విద్యార్థులు హర్షం వ్యక్తం చేస్తూఆమెకుఅభినందనలు తెలిపారు.రాష్ట్రస్థాయిలోనూ ఉత్తమ ప్రతిభ కనబర్చి విజయం సాధించాలని ఆకాంక్షించారు.

ప్రజాసీమ

# కలకడలో పంచాయతీ ఎన్నికల ఏర్పాట్లు..





## 154 పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితా విడుదల

**కలకడ ప్రజాసీమ:**

గ్రామ పంచాయతీ ఎన్నికలు--2026కు సంబంధించి రాష్ట్ర ఎన్నికల కమిషన్, జిల్లా ఎన్నికల అథారిటీ ఆదేశాల మేరకు కలకడ మండలంలో ఎన్నికల ఏర్పాట్లు కొనసాగుతున్నాయి. మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో 154 వార్డులకు 154 పోలింగ్ బూత్‌లు/స్టేషన్లు ఏర్పాటు చేస్తూ రూపొందించిన డ్రాఫ్ట్ జాబితాను అధికారులు ప్రజల పరిశీలనకు అందుబాటులో ఉంచారు. 16 గ్రామ పంచాయతీ కార్యాలయాలతో పాటు కలకడ మండల పరిషత్ కార్యాలయం, తహశీల్దార్ కార్యాలయాల్లోని నోటీసు బోర్డులపై డ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్ జాబితాను ప్రదర్శించారు. సంబంధిత పంచాయతీ అభివృద్ధి అధికారుల వద్ద కూడా జాబితా అందుబాటులో ఉంచినట్లు ఎంపీడీఓ భాను ప్రసాద్ తెలిపారు.పోలింగ్ కేంద్రాలపై అభ్యంతరాలకు అవకాశండ్రాఫ్ట్ పోలింగ్ స్టేషన్లపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులకు ఏవైనా అభ్యంతరాలు లేదా సూచనలు ఉంటే ఆగస్టు 26వ తేదీలోగా కలకడ మండల పరిషత్ కార్యాలయంలో వ్రాతపూర్వకంగా తెలియజేయాలని అధికారులు సూచించారు. ప్రజలు తమ పరిధిలోని పోలింగ్ కేంద్రాల వివరాలను పరిశీలించి, ఏవైనా అభ్యంతరాలు ఉంటే గడువులోగా తెలియజేయాలని ఎంపీడీఓ కోరారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు జాబితా ప్రదర్శనగ్రామ పంచాయతీ ఎన్నికలకు సంబంధించి మండలంలోని 16 గ్రామ పంచాయతీల పరిధిలో ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్లను ఓటరు జాబితాలో గుర్తించి, ఆయా గ్రామ పంచాయతీ కార్యాలయాల నోటీసు బోర్డులపై ప్రజల పరిశీలన కోసం ప్రదర్శించినట్లు ఎంపీడీఓ తెలిపారు. సంబంధిత పంచాయతీ అభివృద్ధి అధికారుల వద్ద కూడా ఈ జాబితాల ప్రతులు అందుబాటులో ఉంచారు.ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపుపై ప్రజలు, ప్రజాప్రతినిధులు, రాజకీయ పార్టీల నాయకులకు ఏవైనా అభ్యంతరాలు ఉంటే ఆగస్టు 28వ తేదీ సాయంత్రం 5 గంటలలోగా సంబంధిత పంచాయతీ అభివృద్ధి అధికారులకు వ్రాతపూర్వకంగా సమర్పించాలని సూచించారు.ఎన్నికల ప్రక్రియలో పారదర్శకత కోసం ప్రదర్శించిన పోలింగ్ కేంద్రాల డ్రాఫ్ట్ జాబితా, ఎస్సీ, ఎస్టీ, బీసీ ఓటర్ల గుర్తింపు జాబితాలను ప్రజలు పరిశీలించి, తమకు సంబంధించిన వివరాల్లో ఏవైనా అభ్యంతరాలు ఉంటే నిర్ణీత గడువులోగా తెలియజేయాలని ఎంపీడీఓ కోరారు.

# గొల్లప్రోలులో అంగన్వాడీ కార్యకర్తలకు జ్ఞానజ్యోతి శిక్షణ పూర్తి

**కాకినాడ జిల్లా (ప్రజా సీమ )**

గొల్లప్రోలు: ఐసీడీఎస్, విద్యాశాఖ, సెర్ప్, ప్రథమ్ సంస్థల ఆధ్వర్యంలో గొల్లప్రోలు బాలికల ఉన్నత పాఠశాలలో నిర్వహించిన ఆరు రోజుల జ్ఞానజ్యోతి శిక్షణ కార్యక్రమం మంగళవారం ముగిసింది. గొల్లప్రోలు మండలంలోని అంగన్వాడీ కార్యకర్తలు ఈ శిక్షణలో పాల్గొన్నారు.శిక్షణ ద్వారా పొందిన జ్ఞానాన్ని అంగన్వాడీ కేంద్రాల్లో సమర్థవంతంగా అమలు చేసి చిన్నారుల సమగ్ర అభివృద్ధికి కృషి చేయాలని నిర్వాహకులు సూచించారు. తల్లిదండ్రులు, సమాజాన్ని భాగస్వాములను చేసుకుని ఐసీడీఎస్ సేవలను మరింత బలోపేతం చేయాలని, చిన్నారులను భావితరాల బాధ్యతాయుతమైన పౌరులుగా తీర్చిదిద్దేందుకు అంగన్వాడీ కార్యకర్తలు కీలక పాత్ర పోషించాలని పేర్కొన్నారు.ఈ శిక్షణలో రిసోర్స్ పర్సన్‌లుగా ప్రాథమిక పాఠశాల ఉపాధ్యాయులు నాగబాబు, శ్రీకాంతి, బాపిరాజు వ్యవహరించి అంగన్వాడీ కార్యకర్తలకు శిక్షణ అందించారు. కార్యక్రమంలో సూపర్‌వైజర్లు మానసదేవి, దేవకుమారి, అంగన్వాడీ కార్యకర్తలు పాల్గొన్నారు.



# తాగునీటి పథకానికి పునరుజ్జీవం

## - డిసిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం

**వేంపల్లె ప్రజాసీమ:**

పులివెందుల నియోజకవర్గం లోని తాగునీటి పథకానికి పునరుజ్జీవం కలిగిందని జనసేన నేత దాసరి రవిశంకర్ అన్నారు. మంగళవారం వేంపల్లెలో డిసిఎం పవన్ కళ్యాణ్ చిత్రపటానికి పాలాభిషేకం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ నియోజకవర్గ ప్రజలకు తాగునీటి కష్టాలు త్వరలోనే తొలగిపోతాయని, వాటర్ గ్రిడ్ పథకానికి కూటమి ప్రభుత్వం పునరుజ్జీవం కల్పించి వేగవంతంగా సంబంధిత పనులు పూర్తి చేస్తున్నట్లు తెలిపారు. డిప్యూటీ సిఎం పవన్ కళ్యాణ్ చొరవతో పనులు త్వరితగతిన పూర్తి అవుతున్నట్లు వెల్లడించారు. రూ. 480 కోట్ల అంచనాతో నియోజకవర్గంలోని ఏడు మండలాల్లో 5.5 లక్షల మందికి తాగునీరు అందించే లక్ష్యంతో చేపట్టిన పనులు 96 శాతం మేర పూర్తి కావస్తున్నట్లు వివరించారు. ఇప్పటికే ఆయా మండలాల్లో తాగునీరు అందుతుందన్నారు. మిగిలిన ప్రాంతాల్లో కూడా త్వరితగతిన పనులు పూర్తి చేసి ఇంటింటికీ తాగునీరు అందించేందుకు చర్యలు చేపడుతున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో నాయకులు రమేష్ రెడ్డి, ఓబుల్ రెడ్డి, లక్ష్మి నారాయణ రెడ్డి, రంగారెడ్డి, కృష్ణ, రామాంజనేయులు, చెన్నకృష్ణారెడ్డి, నారాయణ తదితరులు పాల్గొన్నారు.



# బస్టాండ్‌లో ప్రయాణికుల బ్యాగుల చోరీ

## 46.500 గ్రా. బంగారు ఆభరణాలు స్వాధీనం

## ఇద్దరు మహిళల అరెస్ట్

## కడప చిన్న చౌక్ ఇన్స్పెక్టర్ రామకృష్ణారెడ్డి వెల్లడి

**కడప, ఆగస్టు 25 (ప్రజా సీమ):**

కడప ఆర్టీసీ బస్టాండ్‌లో రద్దీని ఆసరాగా చేసుకుని మహిళా ప్రయాణికులను ఏమార్చి వారి బ్యాగుల్లోని బంగారు ఆభరణాలను దొంగిలించిన ఇద్దరు మహిళలను చిన్నచౌక్ పోలీసులు అరెస్ట్ చేసి, సుమారు రూ.5 లక్షల విలువైన 46.500 గ్రాముల బంగారు ఆభరణాలను స్వాధీనం చేసుకున్నట్లు చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ ఇన్‌స్పెక్టర్ బి. రామకృష్ణారెడ్డి పాత్రికేయులకు తెలిపారు. కడప జిల్లా ఎస్పీ షేల్కే నచికేత్ విశ్వనాథ్, ఆదేశాల మేరకు, కడప ఇన్‌చార్జ్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఈ. బాలస్వామిరెడ్డి పర్యవేక్షణలో ఇన్‌స్పెక్టర్ బి. రామకృష్ణారెడ్డి, సబ్‌ఇన్‌స్పెక్టర్ టి. హరిప్రసాద్, సిబ్బందితో ప్రత్యేక బృందాలు ఏర్పాటు చేసి నిందితులపై నిఘా ఉంచారు. చిన్నచౌక్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ఆర్టీసీ బస్టాండ్‌లో 14వ వేదిక వద్ద నెల్లూరుకు వెళ్లే బస్సు ఎక్కుతున్న మహిళా ప్రయాణికుల రద్దీని ఆసరాగా చేసుకుని వారి లగేజ్ బ్యాగుల జిప్పులు తీసి బంగారు వస్తువులను దొంగిలించిన కేసులో, మంగళవారం బస్టాండ్‌లోని గ్యారేజీ సమీపంలో నంద్యాల జిల్లా ఆత్మకూరు మండలం సిద్దాపురం గ్రామానికి చెందిన తమ్మిశెట్టి సుశీల, తమ్మిశెట్టి రేణుకలను అరెస్ట్ చేసి వారి వద్ద నుంచి 46.500 గ్రాముల బంగారు వస్తువులను స్వాధీనం చేసుకున్నారు. వాటిలో ఐదు పొరల నల్లపూసల దండ 20 గ్రాములు, మూడు పెద్దవారి బంగారు ఉంగరాలు 5.120 గ్రాములు, బంగారు రాళ్ల నెలవంక 2.040 గ్రాములు, గుండ్ల డిజైన్‌లోని మోహన్ మాల 15.700 గ్రాములు, రెండు చిన్న పిల్లల బంగారు ఉంగరాలు 1.440 గ్రాములు, ఒక జత బుట్ట కమ్మలు 2.260 గ్రాములు ఉన్నాయని తెలిపారు.
దర్యాప్తులో తమ్మిశెట్టి సుశీల, తమ్మిశెట్టి రేణుకలు రాంబాయి అనే మహిళతో కలిసి దొంగతనానికి పాల్పడినట్లు, వీరికి బుజ్జిబాబు అనే వ్యక్తి సహకరిస్తున్నట్లు వెల్లడైందని, మరికొన్ని బంగారు వస్తువులు రాంబాయి వద్ద ఉన్నట్లు, కొన్ని వస్తువులను ఐఐఎఫ్ఎల్ ఫైనాన్స్ సంస్థలో తాకట్టు పెట్టినట్లు నిందితులు తెలిపారని సీఐ తెలిపారు. ఈ కోణంలో సమగ్ర దర్యాప్తు చేసి మిగిలిన బంగారు వస్తువులను రికవరీ చేయాల్సి ఉందన్నారు. కేసును ఛేదించి నిందితులను అరెస్ట్ చేసిన సీఐ, ఎస్ఐ టి. హరిప్రసాద్, ఏఎస్ఐ వెంకటేశ్వర్లు, హెడ్ కానిస్టేబుల్ శివకుమార్, కానిస్టేబుళ్లు ప్రదీప్ కుమార్, ఖాదర్ హుస్సేన్, మాధవరెడ్డి, నాగరాజు, సుధాకర్ యాదవ్, మహిళా సిబ్బంది శ్రీదేవి, మహేశ్వరిలను ఇన్‌చార్జ్ సబ్ డివిజనల్ పోలీస్ అధికారి ఈ. బాలస్వామిరెడ్డి అభినందించి రివార్డుల కోసం సిఫార్సు చేసినట్లు తెలిపారు. బస్టాండ్‌లలో ప్రయాణికులు అప్రమత్తంగా ఉండాలని, బస్సు ఎక్కే సమయంలో రద్దీని ఆసరాగా చేసుకుని దొంగలు తోసుకుంటూ లేదా తొందరపెడుతూ దృష్టి మరల్చి చోరీలకు పాల్పడే అవకాశం ఉన్నందున జాగ్రత్తగా ఉండాలని సూచించారు. మొబైల్ ఫోన్, పర్స్, నగదు వంటి విలువైన వస్తువులను భద్రంగా ఉంచుకోవాలని, బంగారు ఆభరణాలను వీలైనంత వరకు బయటకు కనిపించకుండా ఉంచాలని, హ్యాండ్‌బ్యాగ్‌లను ముందువైపు పెట్టుకుని పట్టుకోవాలని, వెనుకకు వేలాడదీయకూడదని తెలిపారు. ఎవరైనా కావాలనే తోసినా, తగిలినా లేదా అనవసరంగా మాట్లాడి దృష్టి మరల్చినా అప్రమత్తంగా ఉండాలని పోలీసులు సూచించారు.




# మదనపల్లి ప్రెస్ క్లబ్ అద్వితీయమైన ప్రగతి సాధించాలి

## - మున్సిపల్ మాజీ వైస్ చైర్మన్ నూర్ అజామ్ ఆకాంక్ష

## - ఘనంగా సన్మానించిన పాత్రికేయులు

**మదనపల్లె (ప్రజా సీమ) :**

పట్టణంలోని మార్వారి వీధి,శీనా టీ స్టాల్ ఎదురుగా ఏర్పాటైన మదనపల్లి ప్రెస్ క్లబ్ ని మాజీ మున్సిపల్ చైర్మన్ నూర్ అజామ్ మంగళవారం సందర్శించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ వాస్తవ పరిస్థితులు,ప్రజా సమస్యలను వార్తల రూపంలో ప్రచురిస్తూ సమాజ శ్రేయస్సు కోసం మదనపల్లి ప్రెస్ క్లబ్ పాత్రికేయులు కృషి చేయాలని తద్వారా అందరి మన్ననలు అందుకోవాలని ఆకాంక్షించారు.ఎటువంటి లాభాపేక్ష లేకుండా,నిష్పక్షపాతంగా వార్తలు ప్రచురిస్తూ,ఇబ్బందులను అధిగమిస్తూ ముందుకు సాగుతున్న పాత్రికేయులకు సెల్యూట్ చేస్తున్నామన్నారు.అయితే పాత్రికేయులు కష్టానికి తగిన ప్రతిఫలం లభించడం లేదని,ప్రభుత్వాలు వారి శ్రమను గుర్తించడం లేదన్నారు.వారికి ఇంటి స్థలాలు కేటాయించి ఆర్థికంగా ఆదుకోవాల్సిన బాధ్యత ప్రభుత్వాలపైన ఉందన్నారు.మాజీ ముఖ్యమంత్రి వైయస్ జగన్మోహన్ రెడ్డి దృష్టికి పాత్రికేయుల సమస్యలను తీసుకెళ్తామని,అదేవిధంగా మదనపల్లి ప్రెస్ క్లబ్ అభివృద్ధికి తనవంతు సహాయ,సహకారాలు అందిస్తానని హామీ ఇచ్చారు.అనంతరం నూర్ అజాంను పాత్రికేయులు ఘనంగా సన్మానించారు.




# ప్రజాసేవే పరమ వదిగా సేవ చేస్తున్న వ్యక్తి మా నాన్న సీనియర్ పాత్రికేయులు

## నాగరాజు తనయుడు నంద్యాల వెంకటేశ్వరరావు తండ్రికి ఘన సత్కారం ..

**పీలేరు ప్రజాసీమ :**

ఏపీడబ్ల్యూజేఎఫ్, ఏపిబిజెఎఫ్ పీలేరు నియోజకవర్గం అధ్యక్షులుగా సీనియర్ పాత్రికేయులు నంద్యాల నాగరాజు ఏకగ్రీవంగా ఎంపికైన సందర్భంగా ఆయన కుమారుడు నంద్యాల వెంకటేశ్వర్‌రావు తన తండ్రికి ప్రేమతో సన్మానం చేసి, బహుమతిని అందజేశారు.ఈ సందర్భంగా నంద్యాల వెంకటేశ్వర్‌రావు మాట్లాడుతూ.. తన తండ్రి నంద్యాల నాగరాజు చిన్ననాటి నుంచి ప్రజా సమస్యల పరిష్కారం కోసం నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. అర్ధరాత్రి సమయంలో కూడా ఎవరైనా తమ సమస్యను చెప్పుకుని ఇంటి తలుపు తట్టినా, వెంటనే స్పందించి "అన్నా.. నేనున్నాను" అంటూ వారి సమస్య పరిష్కారం అయ్యే వరకు శ్రమించడం ఆయనకు అలవాటుగా మారిందన్నారు.ప్రజల సమస్యలను తన సమస్యలుగా భావించి, వారి బాధలను తన బాధగా స్వీకరించి, సమస్య పరిష్కారం అయ్యే వరకు నిద్రాహారాలు సైతం మాని పనిచేసిన సందర్భాలు ఎన్నో ఉన్నాయని వెంకటేశ్వర్‌రావు గుర్తుచేశారు. ప్రజల కుటుంబాల్లో సంతోషం నిండిన తర్వాతే ఆయన ఇంటికి తిరిగి వచ్చేవారని అన్నారు.ప్రజా సమస్యలపై అక్షర సమరంప్రజా చైతన్య వేదికల ద్వారా ప్రజల్లో అవగాహన కల్పించడంతో పాటు, పత్రికా రంగంలో అవినీతి, అక్రమాలు, ప్రజా సమస్యలపై తన అక్షరంతో నిరంతరం పోరాటం చేస్తున్నారని వెంకటేశ్వర్‌రావు తెలిపారు. వివిధ పత్రికల్లో కింది స్థాయి నుంచి ఉన్నత స్థాయి వరకు పనిచేస్తూ "శభాష్ నాగరాజు" అనిపించుకున్నారని పేర్కొన్నారు.కలికిరి ప్రాంతం నుంచి ప్రజా సేవకు తన జీవితాన్ని అంకితం చేస్తూ, ఒకవైపు కుటుంబాన్ని, మరోవైపు పత్రికా రంగాన్ని రెండు కళ్లుగా భావించి ముందుకు సాగుతున్నారని అన్నారు. ప్రజల సమస్యలపై ఆయన చేస్తున్న పోరాటం, సేవా కార్యక్రమాల కారణంగా ప్రజల్లో ప్రత్యేక గుర్తింపు, అభిమానాన్ని సంపాదించుకున్నారని తెలిపారు."ఇలాంటి తండ్రికి పుత్రుడిగా జన్మించడం నా పూర్వజన్మ సుకృతంగా భావిస్తున్నాను" అని వెంకటేశ్వర్‌రావు భావోద్వేగంతో పేర్కొన్నారు.ప్రజా సేవ కోసం ఎన్నో సందర్భాల్లో కుటుంబపరంగా త్యాగాలు చేయాల్సి వచ్చినప్పటికీ, "స్వలాభం కొంత మానుకొని పొరుగువాడికి తోడపడవోయ్" అనే మాటను అక్షరసత్యంగా పాటిస్తూ తన తండ్రి నిత్యం సేవా కార్యక్రమాలు కొనసాగిస్తున్నారని తెలిపారు.పేద ప్రజల సమస్యలకు తన అక్షరాన్ని ఆయుధంగా మలిచి, వారి జీవితాల్లో వెలుగులు నింపేందుకు కృషి చేస్తున్న నంద్యాల నాగరాజుకు పీలేరు నియోజకవర్గ ఏపీడబ్ల్యూజేఎఫ్ గౌరవ అధ్యక్షుడిగా బాధ్యతలు దక్కడం తమ కుటుంబానికి ఎంతో ఆనందంగా ఉందన్నారు.ఈ సందర్భంగా తన తండ్రికి హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియజేస్తూ, భవిష్యత్తులో కూడా మరింత ప్రజా సేవ చేయాలని ఆకాంక్షించారు.




# పీలేరు డివిజన్ స్థాయి నిఘా పర్యవేక్షణ కమిటీకి దరఖాస్తుల ఆహ్వానం.

**పీలేరు ప్రజాసీమ:**

పీలేరు రెవెన్యూ డివిజన్ పరిధిలో త్వరలో డివిజన్ స్థాయి నిఘా పర్యవేక్షణ కమిటీ ఏర్పాటు చేయనున్నట్లు పీలేరు డివిజన్ సాంఘిక సంక్షేమ అధికారి కృష్ణ తెలిపారు.పీలేరు ఆర్డీవో పర్యవేక్షణలో ఏర్పాటు చేయనున్న ఈ కమిటీలో భాగస్వామ్యం కావాలనుకునే డివిజన్ పరిధిలోని ఎస్సీ, ఎస్టీ సంఘాలు, స్వచ్ఛంద సంస్థలు (ఎన్జీవోలు) తమ ప్రతినిధుల వివరాలతో పూర్తి బయోడేటాను సమర్పించాలని ఆయన కోరారు.కమిటీలో సభ్యులుగా పాల్గొనేందుకు ఆసక్తి ఉన్న వారు తమ పూర్తి బయోడేటాతో కూడిన దరఖాస్తులను ఆగస్టు 27వ తేదీ సాయంత్రం 4 గంటలలోపు పీలేరు సాంఘిక సంక్షేమ శాఖ కార్యాలయంలో సమర్పించాలని సూచించారు.అర్హత, ఆసక్తి ఉన్న ఎస్సీ, ఎస్టీ సంఘాలు, స్వచ్ఛంద సంస్థల ప్రతినిధులు ఈ అవకాశాన్ని వినియోగించుకుని నిర్ణీత గడువులోగా దరఖాస్తులు సమర్పించాలని సాంఘిక సంక్షేమ అధికారి కృష్ణ కోరారు.

# తాగునీటి సమస్య పరిష్కారానికి ప్రత్యేక కార్యాచరణ

## - ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషా స్పష్టం

మదనపల్లె (ప్రజా సీమ) :

నియోజకవర్గంలో నెలకొన్న సమస్యలను యుద్ధ ప్రాతిపదికిన పరిష్కరించాలని ఎమ్మెల్యే షాజహాన్ బాషా సూచించారు.మంగళవారం మదనపల్లి మండలం సమావేశ మందిరంలో నిర్వహించిన నియోజకవర్గ పరిధిలోని మూడు మండలాల ఎంపీడీవోలు,పంచాయతీ సెక్రెటరీ,ఆర్డబ్ల్యూఎస్,ఇరిగేషన్ ఇంజనీర్లు,స్పెషల్ ఆఫీసర్లతో ఎమ్మెల్యే షాజహాన్ బాషా సమీక్ష నిర్వహించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ఎలినోవో నేపథ్యంలో నియోజకవర్గంలో నెలకొన్న తాగునీటి ఎద్దడిని నివారించేందుకు యుద్ధ ప్రాతిపదికన చర్యలు చేపట్టాలని,ఇందులో భాగంగా కొత్తబోర్లు డ్రిల్ చేయించడం,ఆగిపోయిన బోర్లను రిపేర్ చేయించడం వంటి కార్యక్రమాలు చేపట్టి నీటి సమస్యను పరిష్కరించాలని సూచించారు.డ్రైనేజీలు,సిసి రోడ్లు,విద్యుత్ సమస్యలపై వెంటనే అధికారులు స్పందించి సమస్యలను పరిష్కరించాలని ఆదేశించారు.ఈ కార్యక్రమంలో మదనపల్లి తాసిల్దార్ తాజ్ మస్రూర్,రామసముద్రం ఎంపీడీవో లతీఫ్ ఖాన్,డిప్యూటీ ఎంపీడీవో అన్నపూర్ణ,కృష్ణవేణి,నిమ్మనపల్లి ఏవో రమేష్ బాబు,డిప్యూటీ ఎంపీడీవో బాలరాజు,మదనపల్లి డిప్యూటీ ఎంపీడీవో తిరుపాల్ నాయక్,భారతి,ఆర్ డబ్ల్యుఎస్ డిఈ రెడ్డప్ప,పంచాయతీరాజ్ డిఈ మహమ్మద్ గౌస్,ఇరిగేషన్ ఏఈ రాయల్ బాబు,పంచాయతీ సెక్రటరీలు,స్పెషల్ ఆఫీసర్లు పాల్గొన్నారు.





# నూతన దంపతులను ఆశీర్వదించిన చమర్తి

## నగేష్ నాయుడు ఇంటికి విచ్చేసిన టీడీపీ ఇంచార్జి

సిద్ధవటం( ప్రజా సీమ)

రాజంపేట నియోజకవర్గం సిద్ధవటం మండలం భాకరాపేట చెందిన ప్రముఖ పాత్రికేయుడు నాగేష్ నాయుడు ఇంటికి రాజంపేట నియోజకవర్గం టిడిపి ఇన్చార్జ్ చమర్తి జగన్మోహన్ రాజు మంగళవారం విచ్చేశారు. మూడు రోజుల క్రితం నగేష్ నాయుడు కుమార్తె నాగ శ్వేత వివాహానికి అనివార్య కార్యక్రమాల వలన హాజరు కాలేక పోవడంతో మంగళవారం స్వయంగా ఆయన ఇంటికి విచ్చేసి నూతన దంపతులు నాగ శ్వేత, భార్గవ నాయుడు లను ఆశీర్వదించారు. ఈ సందర్భంగా చమర్తి మాట్లాడుతూ సిద్ధవటం మండలానికి చెందిన నాగేష్ నాయుడు తనకు ఎంతో అప్తుడని,ఆయన ఇంట్లో వివాహానికి హాజరు కాలేకపోయానని,అందుకు ఇప్పుడు వచ్చి ఆశీర్వదిస్తున్నానని,నిండు నూరేళ్లు వారి సంసారం సంతోషంగా సాగాలని ఆకాక్షించారు. ఈ కార్యక్రమంలో ఒంటిమిట్ట జడ్పిటిసి ముద్దు కృష్ణారెడ్డి, ఎంపీటీసీ భాష, రాజంపేట సుబ్రహ్మణ్యం నాయుడు, భాకరాపేట నాయకులు, తూర్రా ప్రతాప్ నాయుడు, నాగమ్ నర్సింహారెడ్డి, బాలినేని సుబ్బరాయుడు, సుబ్బరాజా, నరసింహులు, రెడ్డయ్య, నాగార్జున నాయుడు, పుల్లయ్య నాయుడు, నరేంద్ర భూపతి నాయుడు, నరేష్ నాయుడు, భాస్కర్ నాయుడు, శ్రీనివాసులు, లోకేష్, రాజు, సురేష్, తదితరులు గ్రామస్తులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు





# మిట్స్ యూనివర్సిటీలో యాంటీ ర్యాగింగ్‌పై అవగాహన సదస్సు





## - హాజరైన అడిషనల్ ఎస్పీ ఎం.వెంకటాద్రి,డీఎస్పీ ఎన్.బుచ్చిరాజు

## - సీనియర్లు జూనియర్లకు మార్గదర్శకులుగా నిలవాలని సూచనలు

మదనపల్లె (ప్రజా సీమ) :

మదనపల్లె సమీపంలోని మిట్స్ డీమ్డ్ టు బి యూనివర్సిటీలో బీటెక్,బీబీఏ,బీసీఏ మొదటి సంవత్సరం విద్యార్థులకు యాంటీ ర్యాగింగ్‌పై మంగళవారం ప్రత్యేక అవగాహన కార్యక్రమం నిర్వహించారు. విద్యార్థుల్లో ర్యాగింగ్ వల్ల కలిగే దుష్పరిణామాలు, చట్టపరమైన చర్యలు,వ్యక్తిగత భద్రత, బాధ్యతా యుతమైన ప్రవర్తనపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యంగా నిర్వహించారు.ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా అన్నమయ్య జిల్లా మదనపల్లె అడిషనల్ సూపరింటెండెంట్ ఆఫ్ పోలీస్ ఎం.వెంకటాద్రి,డీఎస్పీ ఎన్.బుచ్చిరాజు,రూరల్ సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఎం.రవి నాయక్ హాజరై విద్యార్థులకు పలు కీలక సూచనలు చేశారు.ఈ సందర్భంగా అడిషనల్ ఎస్పీ ఎం.వెంకటాద్రి మాట్లాడుతూ ర్యాగింగ్ అనేది సరదాగా తీసుకునే అంశం కాదని,అది బాధిత విద్యార్థుల మానసిక స్థితిపై తీవ్ర ప్రభావం చూపడంతోపాటు వారి విద్య,వ్యక్తిగత జీవితం,భవిష్యత్తులపై ప్రతికూల పరిణామాలకు దారితీస్తుందని తెలిపారు.కళాశాల జీవితం ప్రతి విద్యార్థి జీవితంలో అత్యంత కీలకమైన దశ అని అన్నారు.విద్యార్థులు భావోద్వేగాలకులోనై తొందరపాటు నిర్ణయాలు తీసుకోకుండా చదువు,నైపుణ్యాభివృద్ధి,కెరీర్ నిర్మాణం,ఉజ్వల భవిష్యత్తుపై దృష్టి సారించాలని సూచించారు.క్యాంపస్‌లో ప్రతి విద్యార్థి స్వేచ్ఛగా,భద్రంగా, ఆత్మవిశ్వాసంతో విద్యను అభ్యసించేలా స్నేహపూర్వక వాతావరణాన్ని కల్పించడంలో ప్రతి ఒక్కరూ బాధ్యత వహించాలని అన్నారు.విద్యార్థులు వారి కెరీర్ ను వదిలి తెలిసి తెలియని వయస్సులో ప్రేమ పెళ్లి అని తొందరపాటు తనానికి వెళ్లి తప్పటడుగులు వేయవద్దన్నారు.ఇద్దరి జీవితాలలో రెండు కుటుంబాల భవిష్యత్తు మీ చేతిలో ఉన్నదని మరువకండి అని అన్నారు.అనంతరం డీఎస్పీ ఎన్.బుచ్చిరాజు మాట్లాడుతూ ర్యాగింగ్‌ను పూర్తిగా అరికట్టేందుకు కఠినమైన చట్టాలు,నిబంధనలు అమల్లో ఉన్నాయని,ప్రతి ఒక్కరు వాటి పై అవగాహన తెచ్చుకోవాలన్నారు. యూనివర్సిటీలో కొత్తగా చేరే విద్యార్థులు వివిధ ప్రాంతాలు,భాషలు,వివిధ సామాజిక నేపథ్యాల నుంచి వస్తారని,కొత్త వాతావరణానికి అలవాటు పడే సమయంలో వారికి సీనియర్ విద్యార్థుల సహకారం,ప్రోత్సాహం,మార్గదర్శకత్వం ఎంతో అవసరమన్నారు. సీనియరు ,,జూనియర్లకు ఆదర్శంగా అండగా నిలవాలి తప్ప వారిని భయపెట్టడం,అవమానించడం,వేధించడం ,ఇబ్బందులకు గురిచేయడం వంటి చర్యలకు పాల్పడకుండా ఉండేలా యూనివర్సిటీ ప్రతినిధులు వారికి అవగాహన కల్పించాలన్నారు.ప్రస్తుతం సోషల్ మీడియా వినియోగం విస్తృతంగా పెరిగిన నేపథ్యంలో విద్యార్థులు తమ పోస్టులు,వ్యాఖ్యలు,సందేశాలు,ఆన్‌లైన్ కార్యకలాపాలు విషయంలో కూడా మరింత బాధ్యతాయుతంగా వ్యవహరించాలన్నారు. జూనియర్ల పట్ల అభ్యంతరకరంగా లేదా అసభ్యంగా ప్రవర్తించడం,బెదిరించడం,వేధించడం,మానసికంగా ఇబ్బంది పెట్టడం,మత్తు పదార్థాల వినియోగానికి ప్రోత్సహించడం వంటి ఘటనలు ఎదురైతే బాధిత విద్యార్థులు భయపడకుండా వెంటనే యూనివర్సిటీ అధ్యాపకులు,యాజమాన్యం లేదా పోలీసులకు సమాచారం అందించాలని తెలిపారు.బాధిత విద్యార్థులకు చట్టపరంగా న్యాయం అందించేందుకు పోలీస్ శాఖ ఎల్లప్పుడూ సిద్ధంగా ఉంటుందని, విద్యార్థులు తమ సమస్యలను దాచిపెట్టకుండా తల్లిదండ్రులు,అధ్యాపకులు, యూనివర్సిటీ యాజమాన్యంతో పంచుకోవాలని సూచించారు.సమస్యలను తొలిదశలోనే గుర్తించి పరిష్కరించుకోవడం ద్వారా అనవసర పరిణామాలను నివారించవచ్చని తెలిపారు.ఈ కార్యక్రమంలో సబ్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్ మధు రామచంద్రుడు,మిట్స్ యూనివర్సిటీ రిజిస్ట్రార్ డాక్టర్ డి.ప్రదీప్ కుమార్,ప్రిన్సిపాల్ డాక్టర్ పి.రామనాథన్,యాంటీ ర్యాగింగ్ చీఫ్ కో-ఆర్డినేటర్ డాక్టర్ తులసీరామ్ నాయుడు,మొదటి సంవత్సర విద్యార్థుల అసిస్టెంట్ డీన్ డాక్టర్ చంద్రమోహన్, వివిధ విభాగాధిపతులు, అధ్యాపకులు, విద్యార్థులు,పోలీస్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణ,ప్రకృతి పరిరక్షణే గ్రీనిపాత్ సంస్థ లక్ష్యం





## - గ్రీనిపాత్ ప్రాజెక్ట్ ప్రతిపాదకులు పంకజ్ రౌతన్ స్పష్టం

## - సింగిరిగుంటలో ఎల్ఎస్‌సీ సమావేశం దిగ్విజయం

మదనపల్లె (ప్రజా సీమ) :

దేవుడు ప్రసాదించిన ప్రకృతి,పర్యావరణ పరిరక్షణే గ్రీనిపాత్ సంస్థ లక్ష్యమని గ్రీనిపాత్ ప్రాజెక్ట్ ప్రతిపాదకులు పంకజ్ రౌతన్ స్పష్టం చేశారు.అన్నమయ్య జిల్లా,పుంగనూరు నియోజకవర్గం, సింగరిగుంట పంచాయతీ,ముల్బాగల్ రోడ్‌లోని శ్రీ మొరవ ఈశ్వర స్వామి భజన మందిరంలో గ్రీనిపాత్ సంస్థ అభివృద్ధి చేస్తున్న ప్రతిపాదిత గోల్డ్ స్టాండర్డ్ అటవీకరణ,పునరటవీకరణ మరియు వృక్ష పునరుద్ధరణ (ఏఆర్ఆర్) ప్రాజెక్ట్,ఇండియా రూట్స్ కలెక్టివ్ : కమ్యూనిటీ-లెడ్ అగ్రోఫారెస్ట్రీ అండ్ ల్యాండ్‌స్కేప్ రెస్టొరేషన్ పేరుతో స్థానిక భాగస్వామ్యదారుల సంప్రదింపుల సమావేశం (ఎల్ఎస్‌సీ)ను ఆగష్టు 19న దిగ్విజయంగా నిర్వహించారు.ఇందులో భాగంగా రైతులు,సమాజ సభ్యులు,స్థానిక ప్రతినిధులు ,ప్రభుత్వ అధికారులు,స్వచ్ఛంద సంస్థలు (ఎన్‌జీఓలు) మరియు ఇతర భాగస్వామ్యదారులు పాల్గొన్నారు.ప్రాజెక్ట్ బృందం ప్రతిపాదిత వ్యవసాయ వనరుల అభివృద్ధి మరియు భూదృశ్య పునరుద్ధరణ కార్యకలాపాలు,పర్యావరణ మరియు సామాజిక ప్రయోజనాలు,జీవనోపాధి అవకాశాలు,కార్బన్ క్రెడిట్ల ఉత్పత్తి మరియు ప్రయోజనాల పంపిణీ విధానం గురించి వివరించింది.భాగస్వామ్యదారులు చురుకుగా పాల్గొని,ప్రాజెక్ట్ అమలు సమయంలో పరిగణనలోకి తీసుకోవాల్సిన విలువైన సూచనలు,అభిప్రాయాలను వెల్లడించారు.ఈ సమావేశంలో గ్రీనిపాత్ ప్రాజెక్ట్ అభివృద్ధి డైరెక్టర్ జయ్ ఆనంద్,అభివృద్ధి మేనేజర్ పంకజ్ రౌతన్,గ్రామీణాభివృద్ధి శాఖ,కృషి విజ్ఞాన కేంద్రం (కేవీకే),అటవీ శాఖ మరియు కాఫీ బోర్డు ప్రతినిధులు,సిరేడ్స్,ప్రకృతి స్వచ్ఛంద సంస్థ,బెలకు ట్రస్ట్,వైఐడిఎస్ స్వచ్ఛంద సంస్థ,స్నేహ ట్రస్ట్ ప్రతినిధులు,రైతులు, సమాజ ప్రతినిధులు మరియు ఇతర స్థానిక భాగస్వామ్యదారులు పాల్గొన్నారు. సంప్రదింపుల సమావేశానికి హాజరు కాలేకపోయిన భాగస్వామ్యదారులు ఈ ప్రకటన ప్రచురించిన తేదీ నుండి 30 రోజులలోపు తమ వ్యాఖ్యలు,అభిప్రాయాలు లేదా ఆందోళనలను సమర్పించవచ్చు. మరిన్ని వివరాలకు పంకజ్ రౌతన్ ०91 70178 90728 మొబైల్ నెంబరును సంప్రదించాలన్నారు.

# ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమానికి విశేష స్పందన

## - 20 వార్డులో నిర్వహించిన కార్యక్రమంలో పాల్గొన్న ఎమ్మెల్యే

## - హాజరైన టిడిపి కార్యదర్శి పచ్చిపాల తులసి రామకృష్ణ






మదనపల్లె (ప్రజా సీమ) :

తెలుగుదేశం పార్టీ ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటా తెలుగుదేశం కార్యక్రమం మదనపల్లి పట్టణ మున్సిపల్ పరిధిలోని 17,18,20 వార్డులలో ఆదివారం నిర్వహించారు.20వ వార్డులో పండుగ వాతావరణంలో ఈ కార్యక్రమం నిర్వహించగా టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి,విశ్వబ్రాహ్మణ కార్పొరేషన్ స్టేట్ డైరెక్టర్ పచ్చిపాల రామకృష్ణ ఆచారి ఎమ్మెల్యేకు శాలువా,పూలమాలతో ఘన స్వాగతం పలికారు.ఇందులో భాగంగా ఎమ్మెల్యే ఇంటింటా తిరుగుతూ తెలుగుదేశం పార్టీ కూటమి పాలనలో చేపట్టిన అభివృద్ధి సంక్షేమ పథకాలను,ప్రజలకు వివరిస్తూ ముందుకు సాగారు.వార్డులలో నెలకొన్న మౌలిక వసతుల సమస్యలను తక్షణం పరీక్షరించాలని సంబంధిత అధికారులకు ఎమ్మెల్యే షాజహాన్ బాష ఆదేశించారు.రెండేళ్ల పాలనపై సాధించిన విజయాల కరపత్రాలను ప్రజలకు అందిస్తూ స్థానిక సంస్థల ఎన్నికలలో తెలుగుదేశం పార్టీని గెలిపించాలని కోరారు.అనంతరం టిడిపి రాష్ట్ర కార్యదర్శి పచ్చిపాల తులసి మాట్లాడుతూ సూపర్ సిక్స్ సంక్షేమ పథకాలతో ప్రజల జీవితాల్లో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు వెలుగులు నింపుతున్నారన్నారు.ముఖ్యమంత్రి తన అనుభవంతో రాష్ట్ర అభివృద్ధికి బాటలు వేస్తున్నారని ప్రశంసించారు.అటు ఏపీని సీఎం చంద్రబాబు నాయుడు,ఇటు మదనపల్లి నియోజకవర్గాన్ని ఎమ్మెల్యే మహమ్మద్ షాజహాన్ బాషాలు అభివృద్ధి పథంలో నడిపిస్తున్నారని కొనియాడారు. త్వరలో జరగబోవు మున్సిపల్ ఎన్నికల్లో కూటమి అభ్యర్థులకు కట్టం కట్టాలని ప్రజలకు ఆమె పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో టిడిపి పట్టణ అధ్యక్షులు అరుణ్ తేజ,క్లస్టర్ ఇంచార్జ్ తాజ్ బాషా,ఎస్.ఏ మస్తాన్,పఠాన్ ఖాదర్ ఖాన్,నాగూర్ వలి,మంగళ ప్రభాకర్,మాజీ సర్పంచ్ ప్రభాకర్,బాబు నాయుడు,గంగారపు రామ్మూర్తి నాయుడు,మార్పురి గాంధీ,రాటకొండ భారతి,విజయమ్మ,ఈశ్వరమ్మ కాలనీ చంద్రశేఖర్ నాయుడు,మండిపల్లి మధుసూదన్ రెడ్డి,ఆర్.కె.శ్రీనివాస్,నవీన్ చౌదరి,కత్తి లక్ష్మన్న,చిప్పిలి గురునాథ్ యాదవ్,బోనాసి జాన్ బాబు,జయరాం యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

## నేడు విడుదలవుతున్న

# టాక్సిక్



టిక్కెట్ రేట్ల పెంపునకు తెలంగాణలో అనుమతి

కన్నడ రాకింగ్ స్టార్ యశ్ హీరోగా నటిస్తున్న పాన్ ఇండియా మూవీ 'టాక్సిక్' ఆగస్టు 26 ప్రపంచవ్యాప్తంగా విడుదల కానున్న తరుణంలో, తెలంగాణ ప్రభుత్వం సినిమా టికెట్ ధరలను పెంచుకునేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ఈ మేరకు హోమ్ శాఖ తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. ప్రభుత్వం జారీ చేసిన జీవో ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా ఉన్న సింగిల్ స్క్రీన్ థియేటర్లలో జీఎస్టీతో కలుపుకుని రూ. 50, అలాగే మల్టీప్లెక్స్‌లు మరియు స్పెషల్ థియేటర్లలో రూ. 100 వరకు అదనంగా టికెట్ ధరలను పెంచుకోవడానికి అనుమతిని ఇచ్చారు. పెంచిన ధరలు సినిమా విడుదలైన రోజు నుంచి సెప్టెంబర్ 4 వరకు పది రోజుల పాటు అమలులో ఉంటాయి. అలాగే ఈ పది రోజుల పాటు రోజుకు అదనంగా ఒక షోతో కలుపుకుని మొత్తం 5 షోలు ప్రదర్శించుకోవడానికి ప్రభుత్వం వెసులుబాటు కల్పించింది. ధరల పెంపుతో పాటు మరికొన్ని కీలక నిబంధనలను కూడా ఖరారు చేసింది. సినీ కార్మికుల సంక్షేమాన్ని దృష్టిలో ఉంచుకుని, తెలుగు ఫిల్మ్ ఇండస్ట్రీ ఎంప్లాయీస్ వెల్ఫేర్ అసోసియేషన్ అకౌంట్‌కు నిర్మాణ సంస్థ 'కేవీఎన్–మాన్స్టర్ మైండ్ క్రియేషన్స్ ఎల్ఎల్పీ' తక్షణమే రూ. 1 కోటి విరాళంగా అందించాలని ప్రభుత్వం స్పష్టం చేసింది. ఈ నిధులను పూర్తిగా సినీ కార్మికుల సంక్షేమం కోసం మాత్రమే ఖర్చు చేయనున్నారు. అలాగే, సినిమా ప్రదర్శన సమయంలో మాదకద్రవ్యాలు, నార్కోటిక్స్ మరియు సైబర్ క్రైమ్ వల్ల కలిగే దుష్ప్రభావాలపై ప్రజలకు, ముఖ్యంగా యువతకు అవగాహన కల్పించే ప్రత్యేక ప్రకటనలను తప్పనిసరిగా ప్రదర్శించాలని థియేటర్ల యాజమాన్యాలను ప్రభుత్వం ఆదేశించింది. ఈ నిబంధనలన్నీ ఎలాంటి లోపాలు లేకుండా కచ్చితంగా అమలయ్యేలా పర్యవేక్షించే బాధ్యతను జిల్లా కలెక్టర్లు, పోలీస్ కమిషనర్లు మరియు సినిమా లైసెన్సింగ్ అధికారులకు అప్పగించారు. ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శిఖా గోయల్ ఈ మేరకు అధికారిక ఉత్తర్వులను జారీ చేశారు. టాక్సిక్' చిత్రాన్ని తెలంగాణలో ప్రముఖ నిర్మాత, పంపిణీ దారుడు, ఎఫ్.డి.సి. ఛైర్మన్ దిల్ రాజు విడుదల చేస్తున్నారు.


## దేశ విభజన నేపథ్యంలో బట్వారా 1947




పేలవ ప్రదర్శనతో ఆకట్టులోకపోయిన చిత్రం

సన్నీ డియోల్ హీరోగా దేశ విభజన గాథ నేపథ్యంలో ఆమిర్ ఖాన్ నిర్మించిన 'బట్వారా 1947' చిత్రం ఆగస్ట్ 14న విడుదలైంది. ఈ సినిమా బాక్సాఫీస్ బరిలో చాలా పేలవమైన ప్రభావాన్ని చూపించింది. దీనికి ముందు ఇదే తరహాలో వచ్చిన 'మై వాపస్ ఆవుంగా' దీనికంటే బెటర్ గా పెర్ఫార్మ్ చేసిందని ట్రేడ్ వర్గాలు చెబుతున్నాయి. 'బట్వారా' చిత్రంతో ఆమిర్ ఖాన్‌కు దాదాపు 90 కోట్ల నష్టం వచ్చిందని అంచనా వేస్తున్నారు. అయితే ఇప్పుడీ సినిమా ఓటీటీ డీల్ సందిగ్ధంలో పడింది. నిజానికి సినిమా రిలీజ్ కు ముందు ఓ ప్రముఖ ఓటీటీ సంస్థ రూ. 125 కోట్లను ఆఫర్ చేసిందట. కానీ అప్పుడు అందుకు ఆమిర్ ఖాన్ అంగీకరించలేదని తెలిసింది. ఇప్పుడు సినిమా విడుదలై పరాజయం పాలు కావడంతో ఏ ఓటీటీ ప్లాట్ ఫామ్ కూడా దీని హక్కులపై ఆసక్తి చూపడం లేదట. 'బట్వారా' సినిమా విడుదలకు ముందే ఓటీటీ డీల్ కుదర్చుకోమని, ఆ కారణంగా ఆర్థికంగా ఉపయోగపడుతుందని ఆమిర్‌కు సన్నీడియోల్ చెప్పినట్టు వార్తలు వచ్చాయి. అయితే ఆయన దానిని ఖండించారు. తమ మధ్య ఓటీటీ డీల్‌కు సంబంధించి ఎలాంటి చర్చ జరగలేదని ఆయన అన్నారు.

## ఇరుముడికి ఫ్యామిలీ ఆడియెన్స్ బ్రహ్మరథం కలెక్షన్లలో వందకోట్ల క్లబ్బుకు చేరిన మూవీ




మాస్ మహారాజా రవితేజ హీరోగా, దర్శకుడు శివ నిర్వాణ తెరకెక్కించిన తాజా చిత్రం 'ఇరుముడి' బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతోంది. విడుదలైన తొలి రోజు నుంచే పాజిటివ్ టాక్‌తో ప్రేక్షకులను ఆకట్టుకుంటున్న ఈ సినిమా కలెక్షన్ల పరంగా సరికొత్త రికార్డులు సృష్టిస్తోంది. ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ నిర్మించిన ఈ చిత్రం కేవలం నాలుగు రోజుల్లోనే ప్రపంచవ్యాప్తంగా రూ.100 కోట్ల గ్రాస్ మార్క్‌ను అందుకుంది. రవితేజ కెరీర్‌లో అత్యంత వేగంగా రూ.100 కోట్ల గ్రాస్ క్లబ్‌లో చేరిన చిత్రంగా 'ఇరుముడి' నిలిచింది. చాలా కాలంగా ఒక భారీ కమర్షియల్ హిట్ కోసం ఎదురుచూస్తున్న రవితేజకు ఈ చిత్రం కెరీర్‌లోనే ప్రత్యేకమైన విజయాన్ని అందించిందని అభిమానులు సంబరాలు చేసుకుంటున్నారు.సాధారణంగా వీకెండ్ ముగిసిన తర్వాత వచ్చే మొదటి సోమవారం చాలా సినిమాల బుకింగ్స్, ఆక్యుపెన్సీలు తగ్గడం సహజం. కానీ 'ఇరుముడి' విషయంలో మాత్రం పరిస్థితి భిన్నంగా కనిపించింది. విడుదలైన నాలుగో రోజు కూడా సినిమా బుకింగ్స్ బలంగా కొనసాగడంతో ట్రేడ్ వర్గాలు ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నాయి. మొదటి రోజు స్థాయికి దగ్గరగా బుకింగ్స్ నమోదవడం 'ఇరుముడి'పై ప్రేక్షకుల్లో ఉన్న క్రేజ్‌ను తెలియజేస్తోంది. రీజినల్ సినిమాల్లో ఫస్ట్ మండే బుకింగ్స్ పరంగా కూడా ఈ చిత్రం కొత్త రికార్డులు నమోదు చేసినట్లు తెలుస్తోంది. 'ఇరుముడి' హవా టికెట్ సేల్స్‌లోనూ స్పష్టంగా కనిపిస్తోంది. ప్రముఖ టికెట్ బుకింగ్ ప్లాట్‌ఫామ్స్‌లో కేవలం నాలుగు రోజుల్లోనే 38 లక్షలకు పైగా టికెట్లు అమ్ముడైనట్లు సమాచారం. భారీ స్థాయిలో ప్రేక్షకులు థియేటర్లకు తరలిరావడంతో అనేక ప్రాంతాల్లో షోలు హౌస్‌ఫుల్ అవుతున్నాయి.

ఏపీ, తెలంగాణలోని పలు ప్రధాన కేంద్రాల్లో ఇప్పటికే హౌస్‌ఫుల్ బోర్డులు కనిపిస్తున్నాయి. ముఖ్యంగా ఫ్యామిలీ ఆడియన్స్ నుంచి సినిమాకు మంచి స్పందన రావడం చిత్రానికి పెద్ద ప్లస్‌గా మారిందని విశ్లేషకులు భావిస్తున్నారు. మొత్తానికి నాలుగు రోజుల్లో రూ.100 కోట్ల గ్రాస్ మైలురాయిని చేరుకున్న 'ఇరుముడి' ఇప్పుడే తన రికార్డుల వేటను ప్రారంభించినట్లు కనిపిస్తోంది. రాబోయే రోజుల్లో ఈ సినిమా ఇంకెన్ని అరుదైన రికార్డులు తన ఖాతాలో వేసుకుంటుందో చూడాలి.

# దృశ్యం-4 కూడా తెరకెక్కడం ఖాయం

స్పష్టత ఇచ్చిన నిర్మాత ఆంటోనీ

భారతీయ చలనచిత్ర పరిశ్రమలో సస్పెన్స్ థ్రిల్లర్ జోనర్‌కు సరికొత్త నిర్వచనం ఇచ్చిన 'దృశ్యం' ఫ్రాంచైజీ నుంచి అదిరిపోయే అప్‌డేట్ వచ్చింది. ఈ సిరీస్‌లో ఇప్పటివరకు వచ్చిన చిత్రాలు బాక్సాఫీస్ వద్ద సంచలనాలు సృష్టించగా, తాజాగా ఈ ఫ్రాంచైజీలో నాలుగో భాగంగా 'దృశ్యం 4' తెరకెక్కనున్నట్లు చిత్ర ప్రముఖ నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ అధికారికంగా ప్రకటించారు. మలయాళ దిగ్గజ నటుడు మోహన్‌లాల్ మరోసారి తన అత్యంత శక్తివంతమైన, ప్రేక్షకులను ఎంతగానో కట్టిపడేసిన 'జార్జ్‌కుట్టి' పాత్రలో కనిపించనున్నారు. ఇటీవల విడుదలైన 'దృశ్యం 3' బాక్సాఫీస్ వద్ద కాసుల వర్షం కురిపించడంతో పాటు, ప్రపంచవ్యాప్తంగా ప్రేక్షకులను సరికొత్త ఉత్కంఠలోకి నెట్టింది. ఈ నేపథ్యంలో కేరళలో జరిగిన ఓ ప్రతిష్టాత్మక అవార్డు వేడుకలో పాల్గొన్న నిర్మాత ఆంటోనీ పెరుంబావూర్ మాట్లాడుతూ.. 'దృశ్యం 4' చిత్రాన్ని కచ్చితంగా నిర్మిస్తున్నామని స్పష్టం చేశారు. ఈ సిరీస్‌ను అద్భుతమైన మలుపులతో నడిపించిన మాస్టర్ మైండ్ డైరెక్టర్ జీతూ జోసెఫ్ ఈ చిత్రానికి కూడా దర్శకత్వం వహించనుండటంతో అంచనాలు అంబరాన్ని అంటుతున్నాయి. మొదటి భాగం నుంచి ప్రతి సీక్వెల్‌లోనూ తన కుటుంబాన్ని కాపాడుకోవడం కోసం జార్జ్‌కుట్టి పోలీసులను, చట్టాన్ని ఏ విధంగా బురిడీ కొట్టించాడనే కథాంశాలు ప్రేక్షకులకు సరికొత్త అనుభూతిని పంచాయి. ఇప్పుడు నాలుగో భాగం ప్రకటన రావడంతో.. జార్జ్‌కుట్టి ఈసారి ఏ స్థాయి సవాళ్లను ఎదుర్కోబోతున్నాడు, ఎలాంటి మైండ్–బ్లోయింగ్ ట్విస్టులతో కథను నడిపించనున్నాడనే ఆసక్తి సర్వత్రా నెలకొంది. త్వరలోనే ఈ క్రేజీ ప్రాజెక్ట్‌కి సంబంధించిన పూర్తి వివరాలు, నటీనటులు మరియు షూటింగ్ షెడ్యూల్ అధికారికంగా వెల్లడి కానున్నాయి.



## తెలుగులో విడుదలవుతున్న 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్'

మలయాళ సినీ పరిశ్రమలో సంచలన విజయాలను నమోదు చేస్తూ బాక్సాఫీస్ వద్ద దూసుకుపోతున్న సరికొత్త ఫీల్–గుడ్ లవ్ అండ్ ఫ్యామిలీ ఎంటర్‌టైనర్ 'బెత్లెహెమ్ కుడుంబ యూనిట్' ఇప్పుడు తెలుగు ప్రేక్షకులను అలరించడానికి సిద్ధమైంది. 'బెత్లెహెమ్ కుటుంబ యూనిట్' అనే పేరుతో రాబోతున్న ఈ సినిమాను టాలీవుడ్ ప్రముఖ నిర్మాణ సంస్థ మైత్రీ మూవీ మేకర్స్ ఘనంగా విడుదల చేయబోతుంది.

యువ కథానాయకుడు నివిన్ పౌలి హీరోగా, సెన్సేషనల్ నటి మమితా బైజు నాయికగా నటించిన ఈ చిత్రానికి గిరీష్ ఎ.డి. దర్శకత్వం వహించారు. కేరళలో ఓణం కానుకగా విడుదలైన ఈ సినిమా అంచనాలకు మించి భారీ వసూళ్లను రాబట్టడమే కాకుండా, ప్రేక్షకుల నుంచి ప్రశంసల వర్షాన్ని అందుకుంది. ముఖ్యంగా నివిన్ పౌలి నటన మరియు మమితా బైజుతో ఆయన ఆన్–స్క్రీన్ కెమిస్ట్రీ ప్రేక్షకులను ఎంతగానో కట్టుపడేసింది. ఇక 'ప్రేమలు' చిత్రంతో తెలుగు ప్రేక్షకులకు అత్యంత దగ్గరైన మమితా బైజు నటిస్తున్న మరో చిత్రం కావడంతో టాలీవుడ్‌లోనూ ఈ సినిమాపై భారీ అంచనాలు నెలకొన్నాయి. భావనా స్టూడియోస్ నిర్మాణంలో తెరకెక్కిన ఈ చిత్రాన్ని ఫ్యూచర్ రన్–అప్ సహకారంతో మైత్రీ రిలీజ్ సంస్థ తెలుగు ప్రేక్షకులకు అందిస్తోంది. అన్ని కార్యక్రమాలు పూర్తి చేసుకున్న ఈ చిత్రం సెప్టెంబర్ 4న థియేటర్లలో విడుదల కానుంది. మలయాళంలో తిరుగులేని విజయం సాధించిన ఈ చిత్రం తెలుగు ప్రేక్షకులను కూడా కచ్చితంగా అలరిస్తుందని చిత్రయూనిట్ ధీమా వ్యక్తం చేస్తోంది.

# బికినీలో కృతిసనన్ రక్షాబంధన్ సెలబ్రేషన్స్



ఏకి పడేసిన నటి, ఎంపి కంగనా రనౌత్

కృతి సనన్ ఇటీవల నటించిన ఓ యాడ్ ప్రస్తుతం చర్చనీయాంశంగా మారింది. దీనిపై ఇప్పటికే నెట్టింట విమర్శలు రాగా.. బాలీవుడ్ నటి, ఎంపీ కంగనా రనౌత్ తాజాగా మండిపడ్డారు. రక్షా బంధన్ అంటే ప్రతి సోదరికీ ఎంతో ప్రత్యేకమైన రోజు. అంత గొప్ప సమయంలో హుందాగా కనిపించాలి. ఈ సాంప్రదాయ పండగకు సంబంధించిన ప్రకటనలో ఇలాంటి దుస్తులా ధరించేది. ఈ రోజుల్లో మహిళలకు లెహంగాలు, జీన్స్, సల్వార్ కమీజ్, చీరలు, పంజాబీ డ్రెస్‌లు.. ఇన్ని రకాలు ఉన్నాయి. ఇన్ని ఉన్నా.. ఇలాంటి బికినీ ధరించి రాఖీ ఎందుకు కడతారు?. ఈ యాడ్ చేసిన స్టైలిష్ట్‌కు ఈ ఆప్షన్లు కనిపించలేదా? ఈ యాడ్ ఉద్దేశపూర్వకంగా చేసినట్లుంది. చాలా అసహ్యంగా కనిపిస్తోందని తన ఇన్‌స్టాలో రాసుకొచ్చారు. ఇటీవల విడుదలైన ఈ యాడ్‌పై తీవ్ర విమర్శలు వస్తున్నాయి. సోషల్ మీడియా వేదికగా కృతిని ట్రోల్



Cinema Madness




Published BY B Ramasubba Reddy, PRINTED AT VSAR PUBLICATIONS, DOOR NO. 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002, PUBLISHED AT 41/1077, SANKARAPURAM, KADAPA, YSR Kadapa District, ANDHRA PRADESH-516002 EDITOR: B Ramasubba Reddy, RNI NO: APTEL/26/A0819, Cell: 9515583664 Email: svscollegerjpt@gmail.com. Owner: Vasantha Lakshmi Narasamma